LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# సంపాదకీయం

D.R. UTTHAMA ★★★ HOTEL

డి.ఆర్. ఉత్తమలో
విందుల వసందు

- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ వుడతో బఫే లంచ్ రూ. 160/- లకే (అన్ని టాక్స్‌లతో కలిపి).

Signature Club Members only avail 20% Discount.

Phones : 317777 - 10 Lines

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 25 21.6.2002 శుక్రవారం 12 పేజీలు వెలిపతి : రూ.3.00లు జీవప్రదాత : నెల్లూరు వీరాసుబ్బారెడ్డి

# దళితులు చేస్తేనే హత్య నేరం అవుతుందా?

**కార్మికమంత్రి సుద్దాల దేవయ్య రాజీనామా చంద్రబాబు ద్వంద్వ నీతికి అద్దం పట్టింది**

రాష్ట్ర కార్మిక మంత్రి సుద్దాల దేవయ్య రాజీనామా ఉదంతం తెలుగు దేశం పట్ల బలహీన వర్గాలలో అసంతృప్తిని, అసహనాన్ని పెంచుతున్నది. దేవయ్య ఒక హత్య కేసులో ఇరుక్కున్నాడు. హత్యకు గురైంది ఆయన దగ్గర కారు డ్రైవర్‌గా పని చేసిన యువకుడు; ఆ యువకుడికి మంత్రి కుటుంబంలోని ఒక మహిళతో అక్రమ సంబంధాలు ఏర్పడ్డాయని వాటిని నిరోధించడంలో విఫలం కావడంతో ఆ కారు డ్రైవర్ను మంత్రి చంపించాడని ఆరోపణ. హత్యకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు మంత్రి అనుచరులు కావడం, వారు పోలీసు దగ్గర నిజం కక్కేయడంతో దేవయ్య రాజీనామా చేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. హత్యకు కుట్ర పన్నిన వాడిగా మంత్రిపై కేసు పెట్టబోతున్నారు పోలీసులు; హత్యా నేరంలో చిక్కుకున్న రాజకీయవాదిని తన మంత్రి వర్గంలో వుంచుకుంటే ప్రజలలో విమర్శలు తలెత్తుతాయన్న భయంతో దేవయ్య రాజీనామాను మారు మాట లేకుండా ఆమోదించాడు ముఖ్యమంత్రి.

ఈ రాజీనామాతో తన ప్రతిష్ట పెరుగుతుందని, నేరం చేసిన వాడు ఎంత పెద్ద పదవిలో వున్నా తాను క్షమించననే సూచన ఇవ్వడానికి ఈ ఉదంతం పనికి వస్తుందని ముఖ్యమంత్రి భావించాడు. కాని అందుకు పూర్తి విరుద్ధ ఫలితాలు ఎదురౌతున్నాయి ఆయనకు.

చంద్రబాబు మంత్రి వర్గంలో మరొక ఇద్దరు మంత్రులపై కూడా నేరారోపణలు వున్నాయి. అందులో కోడెల శివప్రసాద్ ప్రథముడు. ఆయన ఇంట్లో ఒక బాంబుల తయారీ కర్మాగారమే బయటపడింది. అది పేలి చాలా మంది చనిపోయారు కూడా. కాని పోలీసులు ఆయనపై కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. ఆనాడు అక్కడ వుండిన పోలీసు సూపరింటెండెంట్ సాక్ష్యాలు సేకరించి, నేరం నిర్ధారించబోయేసరికి, క్షణాల మీద ఆ కేసును సిబిసిఐడికి బదలీ చేశాడు ముఖ్యమంత్రి. ప్రతిపక్షాలు, పత్రికలు ఎంత ఆందోళన చేసినా ఈనాటికీ ఈ కేసులో నిజాలు వెల్లడించడానికి కూడా ప్రభుత్వం సిద్ధపడడం లేదు. శివ ప్రసాద్‌ను రక్షించడానికి చంద్రబాబు ఏ చిన్న అవకాశాన్ని విడిచి పెట్టలేదు. కేంద్రంలో తన పలుకుబడి వాడి, సిబిఐ చేత శివప్రసాద్‌కు క్లీన్ చిట్ ఇప్పించి మరీ ఆయన్ను మంత్రి వర్గంలో చేర్చుకున్నారు.

మరొక మంత్రి రామసుబ్బారెడ్డి. ఆయనపై ఒక జంట హత్యల కేసు వుంది. ఫ్యాక్షన్ రాజకీయాలలో తల పండిన రామసుబ్బారెడ్డికి హత్యలు మంచినీళ్ల ప్రాయం. ఇప్పటికీ ఆ కేసులు కోర్టులలో విచారణలో వున్నాయి. ఏ కోర్టు కూడా ఆయన్ను నిర్దోషిగా ప్రకటించలేదు.

కాని దేవయ్య కేసు ఇంకా ప్రాథమిక విచారణలోనే వుంది; పోలీసులు పట్టుకున్న ఇద్దరు హంతకులు మంత్రి పేరు చెప్పడం మాత్రమే జరిగింది; వారు చెప్పింది నిజమా, ఆ హత్యలో మంత్రి పాత్ర ఎంత, అందుకు సాక్ష్యాధారాలు వున్నాయా, వుంటే అవి కోర్టు విచారణలో నిలుస్తాయా అన్న ప్రశ్నలు చాలా

కొరవ 12వ పేజీలో

# కొమ్మిపై చర్యకు వెనుకాడితే పోలీసుల పట్లనే నమ్మకం పోతుంది!

పోలీసు వ్యవస్థ మనుగడకు కీలకం - ప్రజల విశ్వాసం. తమకేదైనా ఆపద వస్తే పోలీసుల సహాయం స్వీకరించాలనే ఉద్దేశ్యం కలగాలంటే - స్టేషన్‌కు వెళ్తే న్యాయం జరుగుతుంది అన్న నమ్మకం వుండాలి. పోలీసులు పలుకుబడి కల్గిన వారి చేతిలో కీలుబొమ్మలనే అభిప్రాయం ప్రచారం లోకి వస్తే సామాన్య జనం ఆ గుమ్మం తొక్కరు. జనంలో ఈ నమ్మకం కల్గించవల్సిన బాధ్యత ఉన్నతాధికారులది.

**ఎస్పీగారూ, మీమీద జనంలోవున్న విశ్వాసాన్ని పాడు చేసుకోకండి!**

గత ఎస్పీ శ్రీనివాసరెడ్డి గారు ఈ బాధ్యతను చక్కగా నిర్వహించారు. మొలమీద గీచిలేని వాడు కూడా ధైర్యంగా, నేరుగా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి తన గోడు విన్పించుకునే పరిస్థితి కల్పించారాయన. అందుకాయన చేసింది - నేరం చేసిన వాడు ఎంత పెద్ద వాడు, ఎక్కడ పలుకుబడి వున్నవాడు అని చూడకుండా చర్య తీసుకోవడం మాత్రమే. అందువల్లనే కొమ్ములు తిరిగిన మగధీరులు కూడా ఆయన ఇక్కడ వున్నన్నాళ్లు పిల్లుల వలె తోకలు ముడుచుకుని వుండిపోయారు.

మెల్ల మెల్లగా ఆ పరిస్థితి మారిపోతున్నదిప్పుడు. ఇప్పటి ఎస్పీ రాజేంద్ర నాథ్‌రెడ్డి కూడా కరుకైన అధికారి అనడంలో సందేహం లేదు; ఆయన గత చరిత్ర చూసిన వారికెవరికైనా అందులో సందేహం అంటూ కలగదు. అయితే మన జిల్లాలో మాత్రం ఆ కరుకుదనం రుచి ఇంకా జనం అనుభవంలోకి రావడం లేదు. న్యాయంగా వుండడం కంటే న్యాయంగా వున్నట్లు కన్పడడం చాలా అవసరమని కోర్టులు భావిస్తాయి. పోలీసులకు కూడా ఈ సూత్రం వర్తిస్తుంది. పోలీసు అధికారులు విధి నిర్వహణలో తమ చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి దొరికిన అవకాశాలను వదలిపెట్టకుండా పని చేసినప్పుడే వారి పట్ల జనాల్లో నమ్మకం ఏర్పడుతుంది. రాజేంద్రనాథ్‌రెడ్డి గారు తనకు దొరికిన అటువంటి అవకాశాన్ని వదలిపెట్టి పెద్ద పొరపాటు చేస్తున్నారు.

ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య మీద మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఇటీవల దౌర్జన్యం

కొరవ 7వ పేజీలో

V.R. INSTITUTE OF POST GRADUATE STUDIES

(Approved by A.I.C.T.E., New Delhi, Affiliated to S.V.University, Tirupati)
A.C. Subba Reddy Buildings, Nellore.

Courses Offered

Selection through ICET
M.B.A.
M.C.A.
Selection through SVUCET
M.Sc., Computer Science
M.Sc., Mathematics
M.Sc., Organic Chemistry
Selection through M.Sc. ISCET
M.Sc., Information Systems

Our Rankers
M.B.A.


B.V.N. Sachindra


V. Sandhya


G. Ravindranath Reddy


B. Sai Lakshmi


B. Sai Sree

M.C.A.


S. Sivarama Krishna


P. Dakshayani


N.C.S.Sukrobana Rao

Survival today depends on the skills which are crucial for a successful Entrepreneurial / corporate career.

To achieve this objective an institution which provides for a gamut of academic and technical skills is needed. VRIPS is one such valuable institution which has

- An experienced and committed faculty with well equipped modern laboratories.
- Live training clinics under the supervision of the student adviser and placement content teams.
- Face to face interaction and guest lectures by eminent academicians / ceos.
- Software skills and management games / business tours, workshops etc.,

Though we may not promise the live concerts of great academicians, experts and leaders like Shiv Khera, stephen. R. covey, Bill Gates etc., we are committed to bring their spirited speeches and content to your mind front. That is the reason why our students have succeeded in securing top varsity ranks/scores and achieved good placements.

We made all this a reality under the dynamic leadership of Sri Anam Vivekananda Reddy M.L.A., Secretary & Correspondent, V.R. Group of Institutions, Nellore.

M.Sc., Computer Science


S. Suneetha


G. Jayaprada


P. Niranjan Babu


D. Amrutha


Sk. Asfa Banu


K.V. Pindiapani

For further details
Visit us at: www.vrips.edu
e-mail:vrips_1994@yahoo.com
Phone : 0861 - 336464.

# డాక్టర్లో ఇంత కుసంస్కారం కూడదు - పోలీసుల పశుత్వం క్షమార్హం కాదు!



వెంకటగిరి నియోజకవర్గం జి.కె.పల్లిలో జరిగిన సభలో మాట్లాడుతున్న మంత్రి చంద్రమోహన్‌రెడ్డి, వేదికపై ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ, జీరంరాందాను, సిసీనటి శారద వున్నారు.

డాక్టరంటే సమాజంలో చాలా గౌరవ భావం వుంటుంది; వైద్యో నారాయణో హరి అన్న సత్తెకాలం రోజులు పోయి, వైద్యురంటే రోగులను పీల్చుకుని తినే జలగ అనే అభిప్రాయాలు ఏర్పడిన ఈ రోజులలో కూడా డాక్టర్ అంటే సమాజంలో భక్తి గౌరవాలు మిగిలి వున్నాయి. సేవకు కాకపోయినా సంస్కారానికి డాక్టర్లు విలువ ఇవ్వడం ఇందుకు కారణం. అయితే ఆత్మకూరులో రాజశేఖరరెడ్డి అనే దంత వైద్యుడు చేసిన ఈ దురాగతం విన్న తర్వాత వైద్య వృత్తి ఎంత దిగజారిపోతున్నదనే ఆవేదన కల్గుతున్నది.

రాజశేఖర్ రెడ్డి దగ్గర పన్ను పీకించుకోవడానికి ఒక వైశ్య యువతి వచ్చిందట. ఆమె వయస్సు చూసి భ్రవసిన ఈ ప్రబుద్ధుడు, తన కామ ప్రకోపాన్నంతటిని ఆమెపై ప్రయోగించినట్లున్నాడు. ఆమెతో వచ్చిన అత్త, మామలను బయటకు పంపి, తలుపు గడిపెట్టి, మత్తు మందు ఇచ్చి, శరీర భాగాలను తడమడం, వొత్తడం వంటి వికారపు పనులన్నీ చేశాడట. తన పతి దేముడి దుర్బుద్ధి తెల్సిన ఆయన భార్య రెండు గంటలైనా తలుపు తెరవక పోవడంతో, తలుపు దబ దబ బాది తెరిపించిందట. అతగాడికి గతంలో కూడా ఇటువంటి నీచాలకు పాల్పడిన చరిత్ర వుందని వినికిడి. కలువాయి మండలం చిత్తలూరు గ్రామానికి చెందిన ఒక ముస్లిం మహిళ పట్ల ఇదే తీరులో ప్రవర్తించి, తన్నులు తిని, వూరు వదలి పెట్టాడట; ఆ తర్వాత ఒంగోలు టౌన్‌లోనూ అటువంటి అనుభవం ఎదురు కానడంతో ఆ వూరు వదలి, ఆత్మకూరు వచ్చాడట. వూరు మారినా బుద్ధి మాత్రం మారినట్లు లేదు.

పాపమా వైశ్య యువతి ఇంటికి వెళ్లిన తర్వాత తన భర్తకు చెప్పుకుని ఏడ్చిందట. వైద్యం కోసం డాక్టర్ దగ్గరకు వెళ్లిన మహిళ ఇట్లా అత్యాచారానికి గురైనదంటే ఎవరికైనా కడుపు మండడం సహజం. ఆ ఉద్రేకంతో ఆమె భర్త, మరికొందరు స్నేహితులు కలిసి డాక్టర్ ఇంటికి వెళ్లి, దేహశుద్ధి చేసి వచ్చారు. అంతటితో సరిపెట్టుకుని వుంటే పేచీ వుండేది కాదు. కాని డాక్టర్ రాజశేఖర్ తనను కొట్టిన వారిపై పోలీసు ఫిర్యాదు చేశాడు. వారు మళ్లీ తన ఇంటికి వచ్చి ఎక్కడ కొడతారో అనే భయంతో పోలీసు ఆశ్రయం కోరినట్లున్నాడతడు. పోలీసులు ఆ యువతి భర్తను స్టేషన్‌కు పిల్చించడంతో వారు జరిగిన ఘోరం వివరించారు. అప్పటికి డాక్టర్ దగ్గర దండిగా లంచం తిని వున్న కృతజ్ఞతతో కాబోలు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాద్ గారు వారు చెప్పేది వినిపించుకోకుండా డాక్టర్‌పై దౌర్జన్యం చేసినందుకు అరెస్ట్ చేస్తానని బెదరించాడట.

ఈ సంగతి తెల్సి రచయిత్రి దొర్నాదుల సుబ్బమ్మ గారు బోక్యం చేసుకుని, స్టేషన్‌కు వెళ్లి, పోలీసుకు నచ్చ చెప్పి చూశారట. కాని వారికి క్రైపు తల కెక్కి, ఆమె ముందు కూడా ఆ యువతిని అవమానకర ప్రశ్నలు వేసి వేధించారట. దానితో ఆ రచయిత్రి నిస్సహాయంగా వెలుపలకు వచ్చేసింది. ఇది తెల్సి ఆర్య వైశ్య సంఘం నాయకులు ఇన్స్‌పెక్టర్‌ను కల్సి, తప్పు ఎవరిదో తెల్సుకుని చర్య తీసుకోమని కోరారట. అయితే అప్పటికి సిఐ గారి ధోరణి మారలేదు. వారికి ఆయన వద్ద అవమానాలు ఎదురౌనాయి. దీనితో రాష్ట్ర వైశ్య సంఘం నేతలు ఆత్మకూరు వచ్చి, స్టేషన్ ఎదుట ప్రదర్శనకు పూనుకున్నారు. అప్పటికి ఇన్స్‌పెక్టర్‌లో మార్పు రాలేదు. ధర్నా చేస్తున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర సంఘం కార్యదర్శి తంగుటూరు రామకృష్ణపై దౌర్జన్యం చేసి, తప్పుడు కేసు పెట్టబోయాడట. సమయానికి డిఎస్పీ వచ్చి దాన్ని నివారించాడు.

ఒక మహిళ తనకు జరిగిన అన్యాయం గురించి చెప్పుకోవడానికి వెళ్తే జరగవల్సిన మర్యాద ఇదేనా? మనం నాగరిక ప్రపంచంలో వున్నామా లేక ఆటవిక రోజులలోకి తిరోగమిస్తున్నామా? ఎవరా పోలీసు ఇన్స్‌పెక్టర్? అతగాడికి మదం తలకెక్కిందా లేక మతి గతి తప్పిందా? ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారి మీద కేసులు కట్టే దుర్బుద్ధి కల్గిన వారిని పోలీసు అధికారులుగా కొనసాగిస్తే పోలీసు స్టేషన్లు జన భక్షణకు విలయాలుగా మారిపోతాయి.

డాక్టర్ అనే వాడు సాధారణ ప్రజలకంటే అధికంగా మహిళల పట్ల మన్నన చూపడం అవసరం. అటువంటి కామం ప్రకోపించి, మద పిచ్చితో వ్యవహారం చేస్తే దేహ శుద్ధి చేయడంలో తప్పు ఏమీ లేదు. పోలీసులు అటువంటి వాడిని మందలించాల్సింది పోయి, వెనుకేసుకొచ్చి బాధితురాలిని మానసిక క్షోభకు గురి చేయడం క్షమించరాని నేరం. ఈ డాక్టర్‌తో పాటు అతడి దగ్గర లంచం మెతుకులు గతికి దుడుకుగా వ్యవహరించిన పోలీసు అధికారుల మీద కేసు పెట్టి, విచారణ జరిపించడం అవసరం.

తారవ 6 పేజీలో

# ఎస్‌ఐల బదలీల్లో ఎస్పీ గారి చేతికి సంకెళ్లు!

నెల్లూరు జిల్లాలో పెద్ద ఎత్తున సబ్‌ఇన్స్‌పెక్టర్ల బదలీలు జరిగాయి. సాధారణంగా ఎస్‌ఐల బదలీలలో ఎస్పీ మాట నెగ్గుతుంది. కానీ ఈ సారి నెల్లూరు ఎస్పీ చేతికి సంకెళ్లు వేసి, మొత్తం కథ తానే నడిపించాడు గుంటూరు డిఐజి. అక్కడ కూడా పేనా మాత్రమే డిఐజి గారిది; దాని చేత వ్రాయించింది మాత్రం జిల్లా తెలుగు నేతలు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు తమ ఇష్టానుసారం బదలీ ఉత్తర్వులు తెప్పించుకున్నారు.

చేజర్ల ఎస్‌ఐ దిలీప్ కుమార్‌ను నెల్లూరులో 6వ టౌన్ స్టేషన్‌కు బదలీ చేశారు. దిలీప్ ఒకప్పుడు త్రీ టౌన్ ఎస్‌ఐగా విఖ్యాతుడు. స్టేషన్ భవనాన్ని రైల్వే దొంగలకు, చీటీ వ్యాపారులకు స్వర్గ ధామంగా మార్చి తరించిన వారాయన. అందువల్ల గత ఎస్పీ దిలీప్ నెల్లూరుకు మళ్లీ రాకుండా దూరంగా పెట్టారు. కాని మంత్రి ఆశీర్వాదం దొరకడంతో దిలీప్ కోరిక నెరవేరింది. నెల్లూరు టూ టౌన్ ఎస్‌ఐ రవిచంద్ర గూడూరు ఎమ్మెల్యే దుర్గాప్రసాద్ సోదరుడు. ఆయన నెల్లూరుకు వచ్చి మూడేళ్లు గడిచాయి కాబట్టి, జిల్లాలో మరొక చోటకు పంపాలని ప్రతిపాదించారు ఎస్పీ గారు. ఎమ్మెల్యే తమ్ముడై వుండి పల్లెటూళ్లలో పని చేస్తే ఎంత అవమానం? దానితో ఆయనకు మనుబోలు స్టేషన్‌కు పోస్టింగ్ వేసినా చేరలేదు. వన్ టౌన్ ఎస్‌ఐ రామకృష్ణకు త్వరలో సిఐ ప్రమోషన్ మీద వెళ్తున్నాడు కాబట్టి అక్కడ తనను నియమించాలని డిఐజి మీద వత్తిడి తెస్తున్నారట. అయితే గతంలో ఒకటిన్నర దశాబ్దం పాటు నెల్లూరులోనే తిష్ట వేసి కోట్లకు పడగలెత్తిన శ్రీనివాసరావు బంగోలు ఎమ్మెల్యే బలరామ కృష్ణమూర్తి సిఫార్సుతో వన్ టౌన్ పోస్టింగ్ తెచ్చుకోనున్నాడని ఒక వార్త. ఆయనకు కోడెల శివప్రసాద్ ఆశీర్వాదం కూడాలభించిందట. ఇక ఆయన బదలీకి అడ్డు ఏమి వుంటుంది చెప్పండి?

సంగం ఎస్‌ఐ విజయభాస్కర్ నెల్లూరు ఎమ్మెల్యే రాజేశ్వరమ్మ అనుగ్రహం సంపాదించాడు; ఆయనకు నెల్లూరు టూ టౌన్‌లో స్థానం దొరికింది. నెల్లూరులో క్రైం ఎస్‌ఐగా వున్న నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే ప్రసన్న కరుణ లభించింది; కొడవలూరు స్టేషన్ దొరికింది. కోవూరు ఎస్‌ఐగా వున్న జయరామయ్య స్థానిక తెలుగు నేతల మాట వినలేదట; దానికి పనిష్‌మెంట్‌గా నెల్లూరులో క్రైం విభాగానికి బదలీ చేశారు.

తతిమా ఎస్‌ఐల బదలీలలో కూడా ఇదే మాదిరి రాజకీయ పలుకుబడులు పని చేశాయి. ఒక్క స్టేషన్. చివరకు నెల్లూరు ట్రాఫిక్ ఎస్‌ఐల నిర్ణయంలో కూడా ఎస్పీ మాట విన్పించుకున్నట్లు లేదు డిఐజి గారు. పాత ఎస్పీ శ్రీనివాసరెడ్డి దగ్గర ఈ పప్పులు వుడికేవి కావు. తన బదిలీలో మార్పులకు రాజకీయ వత్తిడులు కారణమని తెలిస్తే ఇక్కడెగిరి అక్కడ పడే వాడు శ్రీనివాసరెడ్డి. ఆయన ధాటికి తట్టుకోలేక డిఐజిలు కూడా కుక్కిన పేల వలె

తారవ 7వ పేజీలో




# ఒంటరైపోయిన వామపక్షాలు

రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయంలో జరిగిన చిన్న పొరపాటు జాతీయ రాజకీయాలలో వామపక్షాల పాత్రపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. అబ్దుల్ కలాం అభ్యర్థిత్వాన్ని కమ్యూనిస్ట్ నేతలు అంగీకరించలేక పోయారు. అందుకు కారణం - కలాం పట్ల అవి శ్వాసం లేదా అపోహలు కాదు; ఆయన బిజెపి నేతృత్వంలోని ఎన్‌డీ కూటమి ఎంపిక చేయడం. తన మత తత్వ భావనలతో దేశ రాజకీయాలను, సామాజిక వాతావరణాన్ని కలుషితం చేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని సమర్థించడమంటే ఆ పార్టీ తప్పుడు విధానాలకు మద్దతు ఇచ్చినట్లు అవుతుంది అన్న విధాన పర నిర్ణయంతో కలాం అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు కమ్యూనిస్టులు. సాధారణ పరిస్థితులలో అయితే వారి అభిప్రాయం సమంజసమే. కాని ఇప్పటి రాజకీయ వాతావరణంలో అబ్దుల్ కలాం అభ్యర్థిత్వాన్ని బిజెపి కోణం నుంచి చూడడం తప్పు. రాజకీయ వాదుల పట్ల, వారి ప్రవర్తన పట్ల విసిగిపోయిన ప్రజానీకం కలాంలో ఒక నూతన నాయకత్వాన్ని వీక్షిస్తున్నది. అందువల్లనే ఆయన పేరు పత్రికలలో వెలువడగానే దేశ వ్యాప్తంగా హర్షామోదాలు వ్యక్తమయ్యాయి. రాష్ట్రపతి పదవి పట్ల అవగాహన లేని సామాన్య జనం కూడా కలాం అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నారు. అది కలాం వ్యక్తిత్వ వైశిష్ట్యం. అణు బాంబులు, ఉపగ్రహాలు, రోదసీ శకటాలు, క్షిపణుల వంటి శాస్త్ర పరిశోధనలలో ముప్పయ్యేళ్లకు పైగా తన ప్రతిభా పాఠవాలు చాటుకుని, దేశ ప్రతిష్టను ఆకాశానికి ఎత్తి పట్టిన శాస్త్రవేత్త ఆయన. కేవలం శాస్త్ర పరిశోధనలలో నిమగ్నం కావడమే కాదు, వాటి ద్వారా భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన నిల్పాలనే తపనతో వ్యక్తిగత సుఖాలు, స్వార్థాలు విసర్జించి, తన జీవితాన్ని హారతి కర్పూరం చేసిన త్యాగధనుడు ఆయన. కేంద్ర క్యాబినెట్ మంత్రిత్వ హోదా పొందినా దాని ద్వారా వచ్చే విలాసాలు, సౌకర్యాలు కాలదన్ని, రెండంటే రెండు గదుల చిన్న ఇంటిలో కాపురం చేసిన నిస్వార్థపరుడు. అన్ని విశేష రంగాలలో తన శాస్త్ర పరిశోధనలు సఫలమై, తాను దేశానికి ఒక అనర్ఘ రత్నం వంటి వాడినని అందరూ ప్రశంసలతో ముంచెత్తుతూ, భారత రత్న వంటి బిరుదులతో సత్కారాలు అందజేస్తున్నా పిసరంత గర్వం, స్వాతిశయం చూపకుండా "వ్యక్తి కంటె దేశం గొప్పది" అని ఒక్క ముక్కలో తన జీవన విధానాన్ని చాటి చెప్పిన వినమ్రుడు కలాం. పరిశోధనాలయాలలో తాను ఆర్జించిన విజ్ఞానాన్ని, అనుభవాన్ని యువతరానికి పంచి పెట్టడానికి కలికి బలపం కట్టుకుని దేశమంతటా తిరుగుతూ లక్షమంది విద్యార్థులతో సంపర్కం పెట్టుకోవడానికి కృషి చేస్తున్న అద్భుత వ్యక్తి ఆయన.

ఇన్ని విశిష్ట గుణాలు కల్గి వుండబట్టే కలాం అభ్యర్థిత్వం పట్ల దేశంలో అంత ఆనందం వెల్లివిరిసింది. నీతి, గతి తప్పిన రాజకీయ వాదులతో విసిగిపోయిన ప్రజానీకానికి ఎడారిలో ఒయాసిస్సు వలె కన్పిస్తున్నది కలాం రంగ ప్రవేశం. ప్రజల నాడి పసికట్టినందువల్లే కాంగ్రెస్ నేత సోనియాగాంధీ తోపాటు, బిజెపి పట్ల బద్ధ ద్వేషం కల్గిన ములాయం సింగ్ యాదవ్ వంటి వారు కూడా బేషరతుగా బిజెపి ప్రతిపాదించిన కలాం అభ్యర్థిత్వానికి సమ్మతి తెలిపారు. ఈ సూక్ష్మాన్ని గ్రహించలేక వామపక్షాలు పెద్ద పొరపాటు చేశాయి. దానితో జాతీయ రాజకీయాలలో వారు ఒంటరి వారిగా మిగిలిపోయారు.

ఈ పొరపాటును సరిదిద్దుకోవడానికి ప్రయత్నించపల్సింది పోనిచ్చి, అబ్దుల్ కలాంకు రాజకీయాలు తెలియవని, రాజ్యాంగం చదవలేదని కుంటి సాకులు చూపి తమ నిర్ణయాన్ని సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తున్నారు కమ్యూనిస్టులు. ఇది మరీ పెద్ద పొరపాటు. అబ్దుల్ కలాం రాజకీయాలకు కొత్త కావచ్చు కాని, రాజకీయ వ్యవస్థతో ఆయనకు ప్రగాఢమైన సంపర్కం వుంది. స్వర్గీయ ఇందిరమ్మ నుంచి ఇప్పటి వాజ్‌పాయి వరకు ప్రతి ప్రధాన మంత్రి వద్ద ఆయన తన శాస్త్ర

జమీన్‌రైతు

పరిశోధనలకు అవసరమైన అనుమతులు, నిధులు, సహకారం పొందగలిగాడు. వారందరి విశ్వాసం చూరగొన్నాడు. రాజ్యాంగ నిపుణత అన్నది అప్రస్తుత విషయం. రాష్ట్రపతి పదవి నిర్వహించిన వారందరూ రాజ్యాంగ నిపుణులా? శాస్త్ర విజ్ఞానం తోపాటు, సంస్కృత పాండిత్యం, సాహిత్య పరిచయం, రచనా పాఠవం, కవితా హృదయం, సంగీత విద్వాంసం కల్గిన అబ్దుల్ కలాంకు రాజ్యాంగం చదవడం పెద్ద కష్టమా? విధాన పర విభేదాలతో బిజెపి నిలబెట్టిన అభ్యర్థిని తిరస్కరించిన కమ్యూనిస్టులు, అదే మాటకు కట్టుబడి వుంటే బాగుండేది; అనవసరంగా కలాం అర్హతల ప్రస్తావన తెచ్చి ప్రజల దృష్టిలో చులకన అయ్యారు.

మతతత్వ భావాలను పరిపాలనలో చొప్పించి, సామాజిక వాతావరణాన్ని కలుషితం చేయడానికి బిజెపి ప్రయత్నిస్తున్న సమయంలో సెక్యులర్ వాదుల మధ్య చీలిక దేశానికి క్షేమం కాదు. మతోన్మాదులపై జాతి యావత్తు ఐక్యంగా పోరు జరపాల్సిన సమయం ఆసన్నమైందని గుజరాత్ దురంతాలు హెచ్చరిక చేశాయి. ఈ పోరులో కమ్యూనిస్టులు నిర్వర్తించవల్సిన పాత్ర ఎంతో కీలకమైనది. గతంలో భూసంస్కరణల కోసం, పారిశ్రామిక కార్మికుల హక్కుల కోసం జరిపిన పోరాటాల బాటలోనే, వాటికంటే ఉధృతంగా ఉద్యమం నడపాల్సిన బాధ్యత వారి మీద వుంది. ఈ చారిత్రక అవసరాన్ని విస్మరించి, చిన్న చిన్న అపోహలు, అపార్థాలతో సెక్యులర్ వాదుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడం విచారకరం. ఇప్పటికైనా మించి పోయింది లేదు; వామపక్షాలు బెట్టుకు పోకుండా తమ తప్పు సవరించుకుని, రాష్ట్రపతి ఎన్నికను ఏకగ్రీవం చేయగల్గితే అబ్దుల్ కలాంకు గౌరవం ఇవ్వడంతోపాటు, సెక్యులర్ వాదుల మధ్య తిరిగి సత్సంబంధాలు ఏర్పడడానికి దోహదపడుతుంది. కమ్యూనిస్టు సోదరులలో ఆ వివేచన కల్గాలని మనసారా కోరుకొంటున్నాం.

## జమీన్‌రైతు

20.6.1952

పేజీలు:8 వెల: 0-2-0

### ఎకరాకు నాలుగుపుట్ల ధాన్యం పండించిన రైతు

నెల్లూరు జిల్లా వ్యవసాయ సంఘం ఆధ్వర్యాన 14తేది కలెక్టరాఫీసులో రైతుల సమావేశం జరిగింది. 1.6.1952 నుండి 14.6.1952 వరకు జరిగిన పరిపంట పక్ష మహోత్సవంలో పరిపంట పోటీలలో గెలుపొందిన వారికి కలెక్టరు చలపతి మొదలియారు గారు బహుమతులు పంచిరి.

జిల్లా బహుమతిగా నిర్ణయించిన మారు రూపాయలు కోవూరు తాలూకా, బొడ్డువారిపాళెం రైతు శ్రీ కాటంరెడ్డి రామిరెడ్డి గారు పొందారు. ఈ రైతు ఒక్క ఎకరంలో 7480 పౌన్లు (1872 పౌన్లు 1పుట్టి) ధాన్యం, అంటే దాదాపు నాలుగుపుట్లు పండించారు.

నెల్లూరు తాలూకా బహుమతి 50 రూపాయలు వస్తు రూపమున, అల్లీపురం అసనాక రామిరెడ్డిగారి కివ్వబడెను. వీరు ఎకరాకు 5260పౌన్లు పండించిరి.

### నెల్లూరు ముచ్చట్లు

### నెల్లూరు ధాన్యం మార్కెట్

నెల్లూరు దానికి చుట్టు ప్రక్కల నుండి విపరీతంగా బియ్యం వస్తున్నవి. ధర ఎట్లున్నా ఎక్కడబడితే అక్కడ బియ్యం ధారాళంగా దొరుకుతున్నవి. కంట్రోళ్లు తీసివేసిన తర్వాత పరిస్థితుల గూర్చి కలెక్టరు అధికార్లనంతా పిలిచి సంప్రతిస్తున్నాడు. పల్లెలలో ఎక్కడైనా పోకిరితనం వల్ల ధరలు పెంచి, సామాన్య జనానికి బియ్యం అందుబాటుగాని సందర్భంలో అట్టిచోట చౌక డిపోలు స్థాపించడానికి కలెక్టరుకు అధికారం ఇవ్వబడి వుందట.

***

టౌన్‌లో బియ్యం ధర జాస్తి అయినందువల్ల సర్దుబాటు నిమిత్తం రేషన్‌పాపులను చౌక డిపోలు క్రింద తెరువమన్నారట. బహుశా రేపటి నుండే బియ్యం ఇవ్వడం ప్రారంభం గావచ్చును. శేరు0-7-9 వుంటుంది. కొద్దిరోజులు ఈ చౌకడిపోలు నడిపితే హెచ్చు ధరలు సర్దుబాటు కావచ్చునేమో!

**50 ఏళ్ల క్రితం**

నెల్లూరుకొక చిక్కు వున్నది. మద్రాసుకు నెల్లూరుకు సంబంధమున్న ఎడల ఎప్పుడూ ఇతర బియ్యం కంటె, నెల్లూరు బియ్యానికి కొంత ఎక్కువ ధరే వుంటుంది. పశ్చిమగోదావరి, కృష్ణ నెల్లూరును కలిపి మధ్యలో గుంటూరును తీసివేయడం కొంత చిక్కుచ్చిది.

### ఏటికి నీరు

ఏటికి ఈ రోజు సాయం కాలానికి నీరు తగులవచ్చునని, సాయం కాలం

కొరవ 10వ పేజీలో

## జనవాణి

# వామపక్షాల మరో తప్పిదం

భారత రాష్ట్రపతి పదవికి శాస్త్రవేత్త అబ్దుల్ కలాం అన్ని విధాల అర్హులు. అణుశాస్త్రవేత్తగా, ప్రధానమంత్రి శాస్త్ర సాంకేతిక సలహాదారునిగా పనిచేయడంతో పాటు భారతరత్న అవార్డు అందుకొన్నా అతి సామాన్యంగా జీవించడం అబ్దుల్ కలాంకే చెల్లింది. ఆయనో స్వాప్నికుడు, రచయిత, సంగీత విద్వాంసుడు, నిత్య విద్యార్థి. భారత దేశాన్ని ప్రపంచంలోని అభివృద్ధి చెందిన ఎనిమిది దేశాల సరసన నిలపాలన్న ఆయన కోరిక సాఫల్యం కావడానికి ప్రతిభారతీయుడు తన వంతు కృషి చేయాలి. దేశంలోని మెజార్టీ పార్టీలన్నీ రాష్ట్రపతిగా కలాం అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూంటే వామపక్షాలు 88ఏళ్ల స్వాతంత్ర్య సమరసేనాని లక్ష్మీ సెహగల్‌ను పోటికి పెట్టడం ఆమెను ఈ వయస్సులో మానసిక వత్తిడికి గురిచేయడమే. రాష్ట్రపతిగా ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన కలాంకు పోటీ పెట్టడం ద్వారా మరో చారిత్రక తప్పిదాన్ని వామపక్షాలు చేస్తున్నాయి.

నెల్లూరు సోలా జానకీదేవి

### అనవసర ఖర్చు

రాష్ట్రపతి పదవికి భారతరత్న ఎపిజె అబ్దుల్ కలాం మించిన వ్యక్తి మరొకరు లేరు. అబ్దుల్ కలాం వంటి ఖ్యాతి నిర్దేశకులు రాష్ట్రపతి అయితే వ్యవస్థలో కొద్దోగొప్పో మార్పులు జరిగి తీరుతాయి. రాజకీయ పార్టీల వ్యక్తులు రాష్ట్రపతి భవన్‌కు పోతుండబట్టి రాష్ట్రపతులంతా రబ్బర్ స్టాంపులై పోయారు. కలాం అణుశాస్త్రవేత్తని, రాజకీయాలు తెలియని వ్యక్తని వామపక్షాలు వ్యాఖ్యానించడం సబబుగా లేదు. ఏకగ్రీవంగా జరిగే ఎన్నికకు, ముదిమి వయస్సులో కెప్టెన్ లక్ష్మీ సెహగల్ పోటిగా నిలబెట్టి ఎన్నిక ద్వారా అనవసర ఖర్చును దేశ ఖజానాపై వేస్తున్నాయి వామపక్షాలు. ఇది మేధావులైన వారికి తగదు.

నెల్లూరు జె.పోలిరెడ్డి

### చంద్రబాబు రాజకీయ అజ్ఞాని

వెన్నుపోటు రాజకీయాల ద్వారా

కొరవ 10వ పేజీలో

ఆహ్వానము

21.6.2002తేది శుక్రవారం ఉదయం 8.00 - 9.00 గంటల మధ్య చందన శాలీ మందిర్ ఎదురుగా, ట్రంకురోడ్డు, నెల్లూరు నందు

బ్యూటీ ప్లాజాలో

బ్యూటీ ప్లాస్టిక్స్

ప్రారంభింపబడుచున్నది. మీకు అవసరమైన గిఫ్ట్ ఆర్టికల్స్, ఇమిటేషన్ జ్యూయలరీ, సూట్‌కేసులు, హ్యాండీక్రాఫ్ట్స్, స్పోర్ట్స్ గూడ్స్, ఎలక్ట్రానిక్స్, హౌస్‌హోల్డ్ ప్లాస్టిక్ ఆర్టికల్స్ అన్నీ ఒకే చోట లభించే అతి పెద్ద మెగా షోరూం పునఃప్రారంభింపబడుచున్నది. సమయం లేనందున అందరినీ కలిసి ఆహ్వానించ లేకపోతున్నాం. ఇదే ఆహ్వానంగా భావించి విచ్చేసి జయప్రదం చేయమని కోరుచూ.

మీ.... కొండా ప్రభుశంకర్, శైలజ

# కబ్జాలలో విలువైన స్థలం
# ప్రజలపై పన్నుల భారం

నెల్లూరు పట్టణంలో కోట్ల రూపాయలు విలువ చేసే మునిసిపల్ స్థలాలు దురాక్రమణల పాలవుతున్నా పట్టించుకొనే వారు లేకుండా పోయారు. ప్రస్తుతం దురాక్రమణలో వున్న మునిసిపల్ స్థలాలకు విముక్తి కల్పించి, మార్కెట్ రేటు ప్రకారం అమ్మితే మరో ఐదేళ్ల వరకు మునిసిపాలిటీ ప్రజల నుంచి పన్నులు వసూలు చేయాల్సిన అవసరమే లేదు. ముత్తుకూరు రోడ్డులో మూసేసిన అపోలో హాస్పిటల్ ప్రక్కనే వున్న లక్షలాది రూపాయల విలువ చేసే మునిసిపల్ స్థలాన్ని వారం రోజుల క్రితమే ఒక వ్యక్తి దురాక్రమించి దర్జాగా ఆదర్శ పాఠశాల పేరిట ఒక స్కూల్‌ను ప్రారంభించేశాడు. అడిగేవాళ్లు లేకపోవ తంతో ఈ స్థలం ప్రక్కనే వున్న మరికొంత స్థలాన్ని ఆక్రమించే పనిలో ప్రస్తుతం నిమగ్నమై వున్నాడు. పొదలకూరు రోడ్డులోని నీళ్ల ట్యాంకు దిగువన పదిపేళ్ల క్రిందట మునిసిపాలిటీ నిర్మించిన 150 గదుల మార్కెట్ నిరుపయోగమయ్యింది. రెండు కోట్ల రూపాయల విలువ చేసే ఈ స్థలంలో దురాక్రమణలు మొదలయ్యాయి. మునిసిపల్ కార్యాలయం ప్రక్కనే వున్న మునిసిపల్ స్థలాలను దురాక్రమించి పక్కా భవనాలు కట్టేస్తున్నా అడిగేవారు లేరు. దర్గామిట్టలోని

తొరవ 11వ పేజీలో

**నెల్లూరుసంగతులు**




ఎపి కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా ఎంపికైన నెల్లూరులోని డెర్మాటాలజిస్ట్ డాక్టర్ శ్రీధర్‌రెడ్డి అభినందన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. వేదికపై డాక్టర్లు సత్యనాథ్, శ్రీధర్‌రెడ్డి, పెంకటగిరి ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ, ఎమ్మెల్సీ జనార్దనరెడ్డి, డాక్టర్లు అశోక్, మధుసూధనశాస్త్రి తదితరులున్నారు.

# లాఠీబలంతో ప్రజా సభలు

నెల్లూరులో ప్రజాప్రతినిధులు పాల్గొనే ఏ సమావేశమైనా ఈ మధ్య పోలీసు పహారాలో జరపడం రివాజుగా మారింది. అది మునిసిపల్, జిల్లాపరిషత్, జిల్లా అభివృద్ధి మండలి సమావేశమైనా తప్పనిసరిగా ఇంటలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, సివిల్ పోలీసులు మామూలు డ్రస్సుల్లో వచ్చి కూర్చొంటున్నారు. సమావేశాల్లో జరిగే చర్చ కనుగుణంగా మారే పరిస్థితులను బట్టి పెద్ద సంఖ్యలో పోలీసులు సమావేశ మందిరాల్లో ప్రవేశించి హడావుడి చేస్తున్నారు. 128ఏళ్ల చరిత్ర గల నెల్లూరు మునిసిపాలిటీలో గడ ఏడాదిగా జరుగుతున్న సమావేశాలను భారీ పోలీసు బందోబస్తుతోనే జరుపుతున్నారు. ఆదాల ప్రభాకరరెడ్డి మంత్రిత్వం పోయి నప్పటి నుంచి అనూహ్యంగా మునిసిపల్ సమావేశాల్లో తెలుగుదేశం, కాంగ్రెస్ కౌన్సిలర్ల మధ్య గొడవలు ఎక్కువయ్యాయి. ఇంటి పన్నులు పెంచాక ప్రతి మునిసిపల్ సమావేశం పట్టణంలోని అన్ని పోలీసు స్టేషన్ల సిబ్బంది తోపాటు ప్రత్యేక ఎఆర్ పార్టీలను పిలిపించి జరపాల్సి వస్తుంది. మూడు నెలలకొకసారి జరిగే జిల్లా అభివృద్ధి మండలి సమావేశాన్ని అప్పటికప్పుడు జరుగుతున్న ఉద్యమాలకు సంబంధించిన ఉద్యమకారులు వచ్చి నిరసన తెలియజేస్తుండడంతో ఈ సమావేశం జరిగే కలెక్టరేట్ ప్రాంగణంలోని గోల్డన్ జూబ్లీహాల్‌ను పోలీసులు దిగ్బంధనం చేస్తున్నారు. ఈ నెల 17తేదిన జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో స్థాయి సంఘ సభ్యుల ఎన్నిక జరగడంతో విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. జడ్పీ ఉద్యోగులు, జడ్పీటిసి, మండలాధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఇతర శాఖల ఉన్నతోద్యోగులు పత్రికా విలేఖరులను మినహా మరెవ్వరినీ సమావేశ మందిరంలోకి పోలీసులు అడుగిడనివ్వలేదు. జిల్లా అభివృద్ధి మండలి, జడ్పీ సమావేశాల సమయంలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రజలకు కనపడతారు. ఈ సమయంలోనే వారి వినతులు వినడంతో పాటు ఇచ్చే ఆస్కారముంది. పోలీసులు ప్రజలను ప్రజాప్రతినిధుల చెంతకు పోనివ్వక

**నెల్లూరు రాజకీయం ఎంత దిగజారింది?**

పోవడంతో తమ గోడు చెప్పుకోలేక పోతున్నారు. ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డికి ప్రజా ఉద్యమాలు, నిరసనలంటే చికాకు కావడంతో ముఖ్యమైన సమావేశాలకు పెద్ద బందోబస్తు ఏర్పాటు చేయించి అధికార పార్టీ వారు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సమావేశాలు జరుపుకొనేలా చేస్తున్నారు. ప్రజా సమస్యలు చర్చించే సమావేశాలు పోలీసుల పహారాలో జరిపించడం ఎంత దురదృష్టకరమో అందరూ ఆలోచిస్తే మంచిది.

## ఇరిగేషన్ ఎస్ఇ లంచాల ఆత్రం!

నెల్లూరు ఇరిగేషన్ ఎస్ఇ ఇంద్రారెడ్డి అక్రమ సంపాదన పట్ల మరీ అంగలార్చుతున్నారు. పనికి ఆహార పథకంలో మస్తుగా సంపాదించిన ఈ అధికారి ఈ శాఖలో వచ్చే నెల 1తేది తర్వాత ఏర్పడబోయే ఖాళీల్లో కొందరు ఉద్యోగుల నియామకం చేస్తానని చెప్పి భారీ మొత్తాలు వసూలు చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖలో ఏడు మందికిపైగా సీనియర్ అసిస్టెంట్‌లను సూపర్‌న్యూమరీ పోస్టుల్లో (పనిలేక ఖాళీగా కూర్చోబెట్టి) ఒక్కొక్కరికి 10వేల నుంచి 13వేల వరకు జీతం ఇస్తున్నారు. జూలై 1తేది తర్వాత ఈ శాఖలో ఏర్పడే ఉద్యోగ ఖాళీల్లో వాస్తవంగా పనిలేక ఖాళీగా వున్నవారిని సర్దాలి. కాని ఏడు సంవత్సరాల తర్వాత ఉద్యోగుల బదలీలు జరుగుతుండడంతో ఖాళీ పోస్టులకు పెరిగిన డిమాండ్ దృష్టిలో పెట్టుకొని ఇంద్రారెడ్డి ఈ బదలీల వ్యాపారం మొదలెట్టారు. కౌన్సిలింగ్ మొదలుకాకమునుపే ఎస్ఇ మొదలెట్టిన ఈ వ్యాపారాన్ని జిల్లా కలెక్టర్ విచారణ జరిపి నిలువరించాల్సి వుంది.

## వర్ధమాన సమాజం సాహిత్య సభలు

నెల్లూరు వర్ధమాన సమాజం యాజమాన్యాన జూలై 7తేది టౌన్

తొరవ 12వ పేజీలో

# ఎగబాకిన నిరుద్యోగం

జిల్లాలో ఏటికేడాది నిరుద్యోగులు పెరిగిపోతున్నారు. ప్రభుత్వం టీచర్లు, పారామెడికల్ సిబ్బంది, పోలీసు శాఖలో మినహా మరో శాఖలో నియామకాలు జరపక పోవడంతో నిరుద్యోగం పెచ్చు పెరిగిపోతూంది. స్వయం ఉపాధి పథకాల మంజూరు పట్ల కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రద్ధ చూపించక పోవడం వల్ల చదువుకొని ఉద్యోగాలు

**జిల్లాలో నిరుద్యోగులు లక్షా 20వేలు**

దొరకనివారు దొరికిన అవకాశాలను బట్టి ప్రైవేట్ సంస్థల్లో చిన్న చితకా ఉద్యోగాల్లో చేరిపోయి అత్తెసరు జీతాలతో జీవనం గడుపుతున్నారు. అవకాశాలు రాని వారంతా ఖాళీగానే వున్నారు. నిరుద్యోగుల గణనకు మినహా సీనియారిటీని బట్టి ఒక్క ఉద్యోగానికి కూడా కాల్‌లెటర్ పంపే పనిలేని పనికిమాలిన కార్యాలయంగా మారిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో జిల్లాకు చెందిన లక్షా 18వేల 10మంది నిరుద్యోగులుగా ఉద్యోగాల కోసం తమ పేర్లు నమోదు చేసుకొని వున్నారు. గతంలో ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకొన్న వారికి సీనియారిటీని బట్టి ఉద్యోగాల నియామకంలో ప్రాముఖ్యత నిచ్చేవారు. ప్రతి ఉద్యోగ దరఖాస్తులో ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నిరుద్యోగిగా కేటాయించిన నెంబరు విధిగా అడిగేవారు. ఆర్టీసిలో కండక్టర్ పోస్టుకు మినహా మరే పోస్టుకు ఎంప్లాయిమెంట్ కార్డును ప్రస్తుతం అడగడమే లేదు. ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ ఆఫీసులో నెల్లూరు, గూడూరు, కావలి పట్టణ పరిధుల్లో నిరుద్యోగులుగా నమోదు చేసుకొన్న పురుషులు 25,895 మంది ఉండగా స్త్రీలు 15,863 మంది వున్నారు. మిగతా గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగులుగా నమోదు చేసుకొన్న వారిలో పురుషులు 60,757 మంది వుండగా స్త్రీలు 15,495మంది వున్నారు. వీరిలో 9వ తరగతి వరకు చదువుకొన్నవారు 15,410మంది వుంటే, పదవతరగతి వరకు చదువుకున్నవారు 62,494 మంది ఇంటర్

తొరవ 11వ పేజీలో




హోటల్ శివప్రియ ఏ.సి.
పాగతోట సెంటర్, ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్లు: 327111, 327112, 327113, 327114

అహ్లాదకరమైన వాతావరణం, అన్నింటికీ అందుబాటులో, టౌన్‌కు సెంటర్లో, అన్ని వసతులు కలిగిన మా శివప్రియ మీ సేవకై పునరంకితమయ్యింది.

24 గంటలూ నేడినీటి సదుపాయం, ప్రతి రూముకు స్టార్ టి.వి. కనెక్షన్, లిఫ్ట్ సౌకర్యం

రండి, ఆతిథ్యం స్వీకరించండి!

25.6.2002తేది 14 వార్షికోత్సవం

నెల్లూరులో మరే హోటల్‌లోను లేని ఇండోర్ పార్కింగ్ సౌకర్యం అదనపు ఆకర్షణ.

# సాంస్కృతికంలో గతికిందెంత?

## బొన్నవాడ ఆలయ ఛైర్మన్ కక్కుర్తి

బొన్నవాడలో వెలసిన కామాక్షమ్మ బ్రహ్మోత్సవాల్లో కమిటీ ఛైర్మన్ చీమల రమేష్ బాబు సాంస్కృతిక కార్యక్రమాల పేరుతో అమ్మవారికి శఠగోపం పెట్టినట్లు తెలిసింది. మామూలుగా ప్రతి బ్రహ్మోత్సవాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు 50వేల నుంచి 70వేల వరకు ఖర్చు పెట్టారు. కానీ ఈసారి ఛైర్మన్ తన అనుచరులను సన్మానించేందుకు, తనకు అత్యంత సన్నిహితులైన ఇద్దరిని సంతృప్తిపరచేందుకు దాదాపు రెండు లక్షల రూపాయల దాకా ఖర్చు పెట్టినట్లు సమాచారం. సినీ గాయని సుశీల పాట కచ్చేరికి 50వేలు ఖర్చుకాగా మిగతా మొత్తం డ్రామాల వారికి ఇచ్చానంటున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల పట్ల ఛైర్మన్ ప్రదర్శించిన ఆసక్తిని బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించేందుకు పెడితే బాగుండేది. భక్తులు తాగేందుకు మంచినీరు దొరకక గ్రామంలోని ఇళ్లకు వెళ్లి అడగాల్సి వచ్చింది. ఖర్చుల విషయంలో ఛైర్మన్ మాత్రం దేవస్థానం పద్దు నుంచి 70వేల రూపాయలు మాత్రమే తీసుకొన్నానని, మిగతాది కాంట్రాక్టర్ల దగ్గర తెచ్చానంటున్నారు. ఈసాకుతో ఛైర్మన్ కామాక్షమ్మ పేరు చెప్పి పెద్ద మొత్తంలో వసూళ్లు చేసినట్లు తెలిసింది.

# ఖాకీకే 'మస్కా' కొట్టారు

వెంకటగిరిలో సినిమా ఫక్కీలో 50వేల రూపాయలు చోరీ అయ్యాయి. తొమ్మిదవ బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ జి.గోపాల్ 17తేది స్టేట్ బ్యాంక్‌లో 50వేలు డ్రా చేసి ఆ డబ్బు ఒక బ్యాగ్‌లో పెట్టుకొని బయటకు వచ్చి

## జిల్లావార్తలు

స్కూటర్ వద్ద వున్న తన కుమారుడు ప్రతాప్‌కు బ్యాగ్ ఇచ్చి స్కూటర్ ఎక్కబోయే సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు మీద ఇరవై రూపాయల నోట్లు నాలుగు వేసి, మీ నోట్లు రోడ్డు మీద పడిపోయాయన్నారు. గోపాల్ ఆ నోట్లు తనవేనని ఎత్తుకోను పోయే సరికి, క్యాష్ బ్యాగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పట్టుకెళ్లారు. గత ఏడాది రిక్రైర్ ఎస్ ఒకరు 40వేలు బ్యాంక్‌లో డ్రా చేసుకొని బయటకు రాగానే ఇదే విధంగా ఆయన క్యాష్ బ్యాగ్ కొట్టేశారు.

## డ్యామ్ రోడ్‌లో తాగుబోతుల వీరంగం

రాపూరు మండలంలోని డ్యామ్ రోడ్‌లో కొత్తగా రోడ్‌పాయింట్‌లో నెలకొల్పిన బెల్ట్ బ్రాండీ షాపులో తాగుబోతులు మద్యం సేవించి వీరంగం సృష్టిస్తున్నారు. ఈ రోడ్ పాయింట్‌లో నెల్లూరు, రాపూరు వైపు వెళ్లే బస్సులాగుతాయి. తాగుబోతుల బెడద భరించలేక ప్రజలు ఓ ఫర్లాంగు దూరం నడిచి వెళ్లి అక్కడ బస్సులు ఎక్కుతున్నారు. రాపూరు మండలంలోని మద్యం షాపులన్నింటినీ సిండికేట్ చేసి ఒకే షాపు వారు పాడుకొని వారి ఆదాయం కోసం

కొరవ 8వ పేజీలో



పర్యావరణ పరిరక్షణకు పాటు పడినందుకు నెల్లూరు నివాసి బ్యాటరీల ఫ్యాక్టరీకి ప్రత్యేక అవార్డును అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. అందుకుంటున్న వారు జెఎండినోయిమక్క సిఇఒ సుబ్బారావు

# వారికి లాభం - వీరికి లంచం

## గూడూరులో కుంభకోణం

చట్ట ప్రకారం గూడూరు మునిసిపాలిటికి దక్కాల్సిన రెండు కోట్ల రూపాయల విలువైన భూమిని కొందరు వ్యక్తులు చేజిక్కించుకొని లాభపడ్డారు. నియమ నిబంధనలు తీసి ప్రక్కన పెట్టి ఈ పనికి సహకరించిన మునిసిపల్ అధికార్లకు పెద్ద మొత్తంలో ముడుపులు అందజేసారు. మునిసిపల్ పట్టణాలు, పంచాయతీల్లోని స్థలాలకు లే అవుట్ చేసి విక్రయానికి పెట్టినప్పుడు అందులో మూడవ వంతు స్థలాన్ని భవిష్యత్తులో ముఖ్యమైన అవసరాల దృష్ట్యా స్థానిక సంస్థలకు స్థల యజమానులు తమ స్వంత ఖర్చులతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి. గూడూరులోని గ్లాస్ ఫ్యాక్టరీని లే అవుట్ చేసి విక్రయించినప్పుడు సైతం మునిసిపాలిటికి ఇదే విధంగా స్థలం సంక్రమించింది. ఇందులో మునిసిపాలిటీ ప్రస్తుతం అర్బన్ హెల్త్ సెంటర్‌ను నిర్వహిస్తూంది. కానీ ఇటీవల పనులు ప్రారంభమైన గూడూరు - గోగినేనిపురం రోడ్డులో 20ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ప్రైవేటు నిమ్మకాయల మార్కెట్‌లో అంకణం స్థలాన్ని కూడా మునిసిపాలిటీకి ఇవ్వలేదు. ఈ ప్రాంతంలో అంకణం స్థలం విలువ పదివేల రూపాయలు. ఈ మొత్తం స్థలంలో మునిసిపాలిటీకి రిజర్వు చేయాల్సిన స్థలం విలువ ఎంత తక్కువనుకొన్నా రెండు కోట్ల రూపాయలు చేస్తుంది. ఈ వ్యవహారాన్ని పట్టించుకోని పాలకవర్గం, అధికారులు స్థలం క్రయవిక్రయాలలో మునిసిపాలిటీకి స్టాంపు డ్యూటీ రాలేదని సమావేశాల్లో వాదించి సరిపెట్టుకొంటున్నారు. మునిసిపల్ పాలకులు, అధికారులను సంతృప్తిపర్చి మునిసిపల్ ఖజానా ఒట్టిపోయేలా చేశారు మార్కెట్ నిర్మాణదారులు. కలెక్టర్ ఈ విషయాన్ని కూలంకషంగా పరిశీలిస్తే దీని వెనుక దాగున్న విషయాలు బయటపడతాయి.

## అక్రమ వాహనాలతో రవాణాశాఖ అక్రమార్జన

ఒక రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ అయిన వాహనం మరో రాష్ట్రంలో తిరగాలంటే ఖచ్చితంగా నో అబ్జెక్షన్ సర్టిఫికేటు తెచ్చుకొని కొంత మొత్తం రవాణా శాఖకు టాక్స్‌గా చెల్లించాలి. కాని తడ నుంచి నాయుడుపేటలోని స్వర్ణముఖి బ్రిడ్జి వరకు జాతీయ రహదారిపై వేస్తున్న నాలుగులైన్ల రోడ్ల పనులు చేస్తున్న మధుసూధన్ బినాపూడి కంపెనీ వారు ఈ నిబంధనలేవీ పట్టించుకోవడం లేదు. రవాణాశాఖాధికారులకు లక్షలాది రూపాయలు లంచంగా ఎరవేసి చెన్నై నుంచి నాలుగు వందలకుపైగా టిప్పర్లు, ట్రాక్టర్లు, లారీలు, గ్రైడర్స్, కార్లు, జీపులు తీసుకొచ్చి రోడ్డు పనులు చేస్తున్నారు. వీటిలో ఒక్క వాహనానికి కూడా నో అబ్జెక్షన్ సర్టిఫికేటు లేదు, టాక్స్ కూడా చెల్లించలేదు. వీటిలో ఒకే నంబరులో తిరిగే పలు వాహనాలు కూడా వున్నాయి. ఈ కంపెనీకి రాష్ట్ర మంత్రి ఒకరు అండగా వుండడంతో తమకెందుకులే అని రవాణాశాఖాధికారులు వచ్చిన మేరకు లంచాలు జేబుల్లో వేసుకొని సరిపెట్టుకొన్నారు. ఇటీవల ఈ వాహనాల్లో ఒక వాహనం యాక్సిడెంట్ చేయగా పోలీసు ఆ వాహనాన్ని పరిశీలించగా ఎటువంటి కాగితాలు లేని విషయం బయటపడినా, పెద్ద మొత్తం లంచంగా ఇవ్వడంతో గమ్ముగుండిపోయారు. కాంట్రాక్ట్ పని మూలంగా కోట్లాది రూపాయలు లాభం పొందుతున్న వారు లంచాలతో అధికారులను కొనెయ్యడం వల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షలాది రూపాయల నష్టం వస్తూంది. జిల్లా కలెక్టర్ ఒకసారి ఆకస్మిక తనిఖీ చేస్తే ఈ అవినీతి వ్యవహారం బట్టబయలవుతుంది.

## స్కూళ్లకు కానుకగా బీరువాలు!

ఏఏఓల సంఘం నాయకుడు చిట్టమూరు దశరథరామిరెడ్డి కుమారుడు ఇటీవల వరకు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా వుండిన సి.శ్రీనివాసులురెడ్డి తాను చిన్నప్పుడు చదివిన స్కూళ్లకు

కొరవ 8వ పేజీలో


పేద, మధ్య తరగతి విద్యార్థినీ, విద్యార్థుల ఆశాజ్యోతి

సుధా కామర్స్ (డే స్కాలర్స్ & రెసిడెన్షియల్)

జయభారత్ హాస్పిటల్ ఎదురుగా, వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు-3. ☎: 339685.

నెల్లూరు జిల్లాలో కేవలం "కామర్స్ & ఆర్ట్స్" గ్రూపులకై స్థాపించబడ్డ ఏకైక విద్యా సంస్థ.

గత పది సంవత్సరాలుగా ఇంటర్ C.E.C./M.E.C./H.E.C. గ్రూపులకు EM & TM లలో ఉత్తమ శిక్షణ ఇస్తూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న సంస్థ.

2002 మార్చి సీనియర్ ఇంటర్ పబ్లిక్ పరీక్షలలో "ఆరు స్టేట్ ర్యాంకులు" నెల్లూరు జిల్లా స్థాయిలో MEC/CEC గ్రూపులు రెండింటిలోను ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసంచేసుకొని రాష్ట్ర స్థాయిలో సంచలనం సృష్టించిన సంస్థ.

సాధారణ ఫీజులు - అసాధారణ ఫలితాలు, అందుకే పేద, మధ్య తరగతి ప్రజలకు "సుధా కామర్స్" పై అత్యంత విశ్వాసము

మెరిట్ విద్యార్థులకు, ఏ కులము, ఏ మతానికి చెందిన వారైనా ఆర్థికంగా వెనుకబడిన వారికి ఫీజులలో రాయితీ ఇవ్వబడును. వివరములకు ఆఫీసు నందు సంప్రదించండి.

డైరక్టర్ : పి. వెంకటేశ్వర్లు, M.Com., B.L., P.G.D.M.M.



అమెరికాలో డయాబిటీస్ వైద్యనిపుణులతో డా॥వై. రాము

SAN FRANCISCO (U.S.A) నందు అమెరికన్ డయాబిటీస్ సమావేశములో పాల్గొని డయాబిటీస్ చికిత్సలో కొత్త ప్రక్రియలు తెలుగొని, తేది 20-6-2002 న తిరిగి వచ్చిన డా॥ వై. రాము గారికి మా హార్థిక శుభాకాంక్షలు

——— డా॥ వై. రాము గారి ప్రగతి ———

1997 IDF సమావేశము- గ్రాంట్స్ అవార్డు-ఫిన్‌ల్యాండ్

1998 EASD ఇంటర్‌నేషనల్ సమావేశము - స్పెయిన్

1998 EASD సమావేశంలో గ్రాంట్స్ అవార్డు పొందిన ఏకైక భారతీయుడు (Only Indian) - బెల్జియం

2000 IDF సమావేశము -Grants Award -మెక్సికో (S. America)

Eli Lilly వారి ఇన్‌సులిన్ పరిశోధన/ఉత్పత్తి కేంద్ర సందర్శన - ఇండియానా పోలిస్, అమెరికా

2001 Diabetic Foot Study Group కు మెంబర్‌గా ఎన్నికైన ఇద్దరు భారతీయులలో ఒకరు, -Grants Award -స్పెయిన్

EASD ఇంటర్‌నేషనల్ సమావేశము -గ్లాస్‌గో, U.K

6 సంవత్సరాలలో 8700 మంది షుగర్ పేషెంట్లనుమోదు చేసుకొని 13 అంతర్జాతీయ డయాబిటీస్ సమావేశములలో పాల్గొనుటకు సహకరిస్తున్న పేషెంట్లకు మా విరుకానుక: ప్రతి శుక్రవారము పేషంట్లను ఉచితముగా చూడబడును. (Free Consultation on Friday)

అందరికి అందుబాటైన ఖర్చుతో చికిత్స చేస్తూ అందరి మన్ననలు పొందిన షుగర్‌వ్యాధి వైద్య నిపుణులు డా॥ వై. రాముగారు.

Dr. వై. రాము

రామకృష్ణ డయాబిటీస్ రిసర్చ్ సెంటర్

రాఘవ సినీ కాంప్లెక్స్ రోడ్, పొగతోట, నెల్లూరు.

ఫోన్స్: 320714, 326283

# నెల్లూరు వుబ్బళింపు

## విశేషములు

### పోలీసు దెబ్బకు మూడు ప్రాణాలు బలి

రొయ్యల గుంటల్లో దొంగతనం చేసారంటూ ఓ గిరిజనుడ్ని పోలీసు లాకప్‌లో నిర్బంధించి, నేరం ఒప్పుకోమని పాశవిక పద్ధతిలో విచారణ జరపడంతో పాటు మిగతా కుటుంబ సభ్యులకు ఇదే గతి పడుతుందని హెచ్చరించడంతో భయపడ్డ ఆ గిరిజన కుటుంబీకులు అన్నంలో విష గుళికలు కలుపుకొని ప్రాణాలు తీసుకున్నారు. ఈ సంఘటనలో అప్పటికప్పుడు ముగ్గురు ప్రాణాలు కోల్పోగా, మరో మహిళ ప్రాణాపాయ స్థితిలో నెల్లూరు పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతూంది. ఇందుకూరుపేట మండలం కొత్తూరు గిరిజన కాలనీకి చెందిన చుక్కా పోలయ్య, అతని భార్య రమణమ్మ, రాసగిరి రమణయ్య, ఆయన భార్య పోలమ్మ ఈ ప్రాంతంలో రొయ్యల గుంటల వద్ద కాపలా వుంటూ జీవనం సాగించేవారు. వీరు కాపలా వుండే ప్రక్క రొయ్యల గుంటల్లో రొయ్యలు దొంగతనం జరిగిందంటూ ఆ గుంటల యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఇందుకూరుపేట పోలీసులు 18తేది ఉదయం చుక్కా పోలయ్యను పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి లాకప్‌లో పెట్టి పరమ కిరాతకంగా కొట్టి, మిగతావారిని కూడా తీసుకరమ్మని చెప్పి రాత్రి వదిలేశారు. ఇంటికి చేరిన పోలయ్య జరిగిన విషయం మిగతా ముగ్గురికి చెప్పి పోలీసు దౌష్ట్యాన్ని తలచుకొని కుమిలిపోయాడు. మిగతా వారికి కూడా ఆగతి పట్టకూడదన్న నిర్ణయానికి వచ్చిన నలుగురూ రాత్రి అన్నంలో విషగుళికలు కలుపుకొని తిని నిద్రపోయారు. ఉదయం వారు లేవకపోవడంతో చుట్టు ప్రక్కల వారు గ్రామ సర్పంచి దృష్టికి ఈ విషయాన్ని తీసుకపోవడంతో, ఆమె పోలీసులకు చెప్పారు. వీరిలో రాసగిరి పోలమ్మ కొన ఊపిరితో వుండడం గమనించి ఆమెను నెల్లూరు ప్రభుత్వాస్పత్రిలో చేర్చారు.

ఈ విషయమై 20తేది పత్రికల్లో వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ అనంతరాము కొత్తూరు గిరిజన కాలనీకి వెళ్లి, వాస్తవాలను అక్కడి వారిని అడిగి తెలుసుకొన్నారు. మృత దేహాలకు రీపోస్టు మార్టం ఉత్తర్వులిచ్చారు. న్యాయ విచారణకు ఆదేశాలివ్వడంతోపాటు, గిరిజన కుటుంబీకులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ధైర్యం చెప్పి వచ్చారు.

21తేది సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సంఘటనా స్థలికి వెళ్లి వచ్చారు. పోలీసు దౌష్ట్యానికి భయపడి ప్రాణాలు తీసుకొన్న గిరిజనులకు దొంగతనాలు చేసే అలవాటు లేదని స్థానికులంటున్నారు. ఇటువంటి వారిపై బలప్రయోగం జరిపిన, జరిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకుంటే న్యాయాని, అన్యాయం చేసినవారవుతారు.

### అమెరికాలో సిఎంరెడ్డికి సన్మానం

నెల్లూరీయుడు, తమిళనాడు డాక్టర్ల సంఘం అధ్యక్షుడు, చెయి తిరిగిన సర్జన్ ప్రొఫెసర్ సిఎంకె. రెడ్డికి మరో అరుదైన గౌరవం లభించింది. వచ్చే నెల 1తేది నుంచి 13తేది వరకు అమెరికాలోని హెక్సాస్‌లో జరిగే అమెరికా తెలుగు అసోసియేషన్ (అటా) మహా సభల్లో డాక్టర్ సిఎంకె.రెడ్డి, ఆయన సతీమణి నిర్మలను సన్మానిస్తారు. అంతర్జాతీయంగా తెలుగు తేజాన్ని విస్తరింపజేసిన వ్యక్తులను అటా సహజంగా సన్మానిస్తుంది. భవిష్యత్తులోనూ సిఎంకె. రెడ్డి ఇటువంటి గౌరవాలు మరెన్నో పొందాలని, నెల్లూరు కీర్తి దశదిశలా వ్యాపింపజేయాలని 'జమీన్‌రైతు' మనసారా ఆకాంక్షిస్తుంది.

### నాయుడమ్మ అవార్డు

నెల్లూరీయుడు, ప్రత్యామ్నాయ ఇంధన వనరుల రూపకల్పనలో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.జగదీష్ తాను స్థాపించిన నాయుడమ్మ సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆల్టర్‌నేటివ్స్ సంస్థ తరఫున ప్రతి ఏడాది ఇచ్చే నాయుడమ్మ అవార్డును ఈ యేడాది భారత అణుపరిశోధనా సంస్థ ఛైర్మన్ డాక్టర్ అనిల్‌కకోద్కర్‌కు ఇస్తున్నారు. రేపు (22తేది) తమిళనాడులోని కవరీపేట ఆర్ఎంకె ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో దీన్ని బహూకరిస్తారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త త్యాగరాజన్, ఆర్.ఎం.కె. ఇంజనీరింగ్ కాలేజి ఛైర్మన్ ఆర్ఎస్.మునిరత్నం పాల్గొంటున్నారు. గత కొన్నేళ్లుగా ఈ అవార్డు బహూకరించే సభను డాక్టర్ జగదీష్ నెల్లూరులోనే నిర్వహించేవారు. కాని ఇక్కడ పెద్ద ప్రోత్సాహం లేకపోవడంతో ఈసారి అంతదూరం వెళ్లినట్లుంది.

### నెల్లూరు రచయిత్రికి ఎక్స్‌రే అవార్డు

విజయవాడలోని ఎక్స్‌రే సాహిత్య మాసపత్రిక ప్రతి ఏడాది రాష్ట్ర స్థాయిలో నిర్వహించే కవితల పోటీల్లో ఈసారి నెల్లూరు రచయిత్రి వ్రాసిన కవితకు ప్రథమ బహుమతి వచ్చింది. ఎకెనగర్‌కు చెందిన తెలుగు టీచరు పెరుగు సృజనా రామం వ్రాసిన 'అత్తయ్య చిరునవ్వు' శీర్షిక పేరిట వ్రాసిన కవిత ఈ బహుమతిని గెల్చుకొంది. రచయిత్రి వాణిజ్య పన్నుల శాఖలో అధికారి. రచయిత పెరుగు రామకృష్ణ సతీమణి. రామకృష్ణకు కూడా గతంలో ఎక్స్‌రే అవార్డు వచ్చిన విషయం పాఠకులకు విదితమే. ఈ అవార్డును సృజనారామంకు త్వరలో విజయవాడలో జరిగే బహుమతి ప్రదానోత్సవ సభలో బహూకరిస్తారు. ఉత్తమ కవితల ఎంపికకు ప్రముఖ కవి నగ్నముని న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

### కావలి డిఎస్పీ బదలీ అయ్యాడు

కావలి డిఎస్పీ జి.రఘునాథరెడ్డి ఎట్టకేలకు సాధారణ బదలీల్లో బదలీ అయ్యారు. ఇక్కడకు హైదరాబాద్‌లోని ఇంటలిజెన్స్ శాఖలో డిఎస్పీగా పని చేస్తున్న శ్రీనివాసరెడ్డిని నియమించారు. తనతోపాటు తెలంగాణా జిల్లాలో పని చేయడంతో పాత ఎస్పీ శ్రీనివాసరెడ్డి, రఘునాథరెడ్డిని జిల్లాకు తీసుకొచ్చారు. వచ్చింది మొదలు ప్రతి కేసులోనూ రఘునాథరెడ్డి క్రింది స్థాయి సిబ్బందిని సైతం మామూళ్లు అడిగి అగుడుపట్టారు. అదేమి దురదృష్టమో కాని జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న డిఎస్పీలంతా మహా ముదురు కేసులు. వీరు చేసే పనులన్నీ ఎస్పీగారికి తెలిసినా వీళ్లపై చర్యలు తీసుకొనే అధికారం తనకు లేదని తప్పించుకొంటున్నారు.

### పొన్నాల అభినందన సభ

నెల్లూరు గర్వించదగ్గ రంగస్థల నటుడు, ఈ యేడాది 'హంస' అవార్డు గ్రహీత పొన్నాల రామసుబ్బారెడ్డి అభినందన సభ జూలై 1తేది టౌన్‌హాల్‌లో జరుగుతుంది. ఆయన అభిమానులను ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నారు సభా నిర్వాహకులు.

### బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ పరీక్ష 30న

వికలాంగులకు కేటాయించిన బ్యాక్‌లాగ్ గ్రూప్ -4 పోస్టుల నియామకానికిలిఖిత పరీక్ష ఈ నెల 30తేది నెల్లూరు డికెడబ్ల్యు కాలేజిలో నిర్వహిస్తామని డిఆర్వో భాస్కర్ చెప్పారు. మొదటి పేపరు ఉదయం 11గంటల నుండి 12.40వరకు, రెండవ పేపరు మధ్యాహ్నం 2గంటల నుండి 4.05 వరకు పరీక్ష నిర్వహిస్తారు. పరీక్షకు హాజరయ్యే వారందరికీ హాల్ టిక్కెట్లు పంపామని, అందనివారు తనను కలసి 28తేది లోగా వీటిని పొందవచ్చని డిఆర్వో చెప్పారు.

### మానసిక వికలాంగుల శిబిరం

నెల్లూరు మద్రాస్ బస్టాండు వద్దనున్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, మాగుంట సుబ్బరామరెడ్డి స్పాస్టిక్ సెంటర్ సంయుక్త నిర్వహణలో 29తేది మానసిక వికలాంగుల శిబిరం ఏర్పాటు చేస్తున్నారు. అంగాలు చచ్చుపడిపోయిన వారు, మానసికంగా ఎదుగుదల తక్కువగా వున్నా, మాటలు స్వచ్ఛంగా రాని పిల్లలను తిరుపతి నుంచి వచ్చే వైద్యనిపుణులుపరీక్షిస్తారు. వీలిస పెదవి, గ్రహణాకుల వున్న వారికి ఉచితంగా ప్లాస్టిక్ సర్జరీ కూడా చేస్తారట. ఈ లోపాలతో బాధపడే పిల్లల తల్లిదండ్రులు తమ పూర్తి వివరాలు రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో నమోదు చేసుకొని శిబిరాన్ని వినియోగించుకోమంటున్నారు జిల్లా కలెక్టర్.


**అన్నీ ప్రముఖ కంపెనీల మందులు, పశువుల మందులు లభించును**

**వివేకా మెడికల్స్**

పాగతోట, నెల్లూరు

ఫోన్: 327691


## క్షమార్హం కాదు

రెండవ పేజీ తొరవ

ఎస్పీ గారూ, మొత్తం సంఘటనలోని నిజానిజాలు మీరే స్వయంగా పరిశీలించి, మీ శాఖ వారనే పానుభూతి చూపకుండా తప్పు జరిగి వుంటే తక్షణం చర్య తీసుకోగల్గితే మీ ప్రతిష్ట పెరుగుతుంది; మీ శాఖ పరువు నిలుస్తుంది.

నెల్లూరు దంత వైద్యుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కెవ్టన్ ఆదోషయ్య, నారాయణరెడ్డి ఆ డాక్టర్‌కు మద్దతుగా ఒక వివరణ ఇచ్చారు. మత్తు మందు వల్ల స్పృహ కోల్పోయిన వారిలో కదలిక తేవడం కోసం పొట్ట మీద వొత్తడం, బిగుతుగా వున్న దుస్తులు వదులు చేయడం వైద్య ప్రక్రియలో సహజమని; పన్ను పీకేటప్పుడు వచ్చే రక్తం చూసి బంధువులు భయపడకుండా వారిని గది నుంచి పంపించి వేశారు తప్ప, ఇందులో డాక్టర్ తప్పు ఏదీ లేదని వారొక ప్రకటన చేసారు. ఈ వివరణ ఇవ్వడానికి ముందు వారు బాధితురాలితో మాట్లాడి, జరిగిన సంఘటనపై వాస్తవాలు తెల్సుకుని వుంటే వారు చెప్పే మాటలకు విలువ వుంటుంది; కాని వారు కేవలం డాక్టర్ వాదన మాత్రమే విని, ఇట్లా ప్రకటన చేయడం భావ్యం కాదు. తోటి డాక్టర్ తప్పు చేసినా సమర్థించవల్సిన బాధ్యత వారి సంఘానికి వుందా? ఇటువంటి ప్రకటనలు చేస్తే మీ సంఘం విలువ పోతుందిసాం!


**అనువైన అపార్ట్‌మెంట్**

నెల్లూరు, మాగుంట లే-అవుట్‌నందు వైభవ్ అపార్ట్‌మెంట్స్, 1వ ఫ్లోర్‌లో ఆధునిక అమరికలుగల 3 Bed అపార్ట్‌మెంట్ విక్రయానికి కలదు.

ఫోన్: 0861-320779

**స్థలం అమ్మబడును**

నెల్లూరు టౌన్ పాదలకూరు రోడ్డు గాదం రోశయ్య నగర్‌కు అనుకుని 290 అంకణముల ఖాళీ స్థలం అపార్టుమెంట్లకు, కళ్యాణ మండపాలకు అనుకూలమైనది అమ్మబడును.

వివరములకు సంప్రదించండి:
ఫోన్స్: నెల్లూరు - 325268
బెంగుళూరు - 6582999

**శుభాభినందనలు**



డా॥ అనిల్‌కుమార్ రెడ్డి. వి



డా॥ రజిత. సి

అమెరికా, జపాన్, సింగపూర్
వైద్య విజ్ఞాన పర్యటన ముగించుకొని వస్తున్న
"డయాబిటిస్" వైద్య దంపతులకు స్వాగతం.

గత 12 సంవత్సరాలుగా మధుమేహ ప్రపంచానికి వైద్యసేవలందిస్తూ నేడు "అమెరికన్ డయాబిటిస్ అసోసియేషన్" వారి శాన్‌ఫ్రాన్సిస్కోలో జరిగిన అంతర్జాతీయ డయాబిటిస్ సదస్సులో పాల్గొని నూతన ప్రక్రియలపై అధ్యయనంచేసి నేడు స్వదేశానికి వస్తున్న శుభసందర్భాన ...

– బంధుమిత్రులు

అనిల్ డయాబిటిస్ సెంటర్
పొగతోట, నెల్లూరు. ఫోన్ : 326161, 329992

**అన్ని స్కూల్స్ యూనిఫాం**



స్కూల్ బ్యాగ్స్,
చుడీదార్స్
అత్యంత తక్కువ
ధరలకే లభ్యం



**చందన బ్రదర్స్**
లేడీస్ & జంట్స్ క్లాత్ షోరూమ్
జి.టి. రోడ్, ఫోన్: 323420
నెల్లూరు

WE ACCEPT MAJOR BANK CARDS

# నమ్మకం పోతుంది

మొదటి పేజీ కొరవ

చేశారు; సమయానికి గన్‌మన్ అడ్డం పడక పోయినా, కృష్ణయ్య అనుచరులు సంయమనం పాటించక పోయినా పెద్ద ఘర్షణ జరిగి వుండేది అక్కడ. ఈ సంఘటనపై కృష్ణయ్య పోలీసు ఫిర్యాదు చేశాడు. కాని మూడు వారాలు గడిచి పోతున్నా ఎస్పీ గారు దానిపై ఒక నిర్ణయం తీసుకోలేక పోతున్నారు.

లక్ష్మయ్య ధోరణి ఎస్పీ గారికి కొత్త కాని జిల్లా ప్రజలకు చాలా పాతది; తన మాటకు ఎదురు చెప్పిన వారెవరైనా పైనపడి దౌర్జన్యం చేయడం ఆయన రాజకీయ శైలి. ఎందరో అధికారులు ఆయన పెట్టే చిత్ర హింసలు, అవమానాలు తట్టుకోలేక కుమిలిపోతున్నారు. గత ఎస్పీ నెల్లూరులో వున్నంత కాలం లక్ష్మయ్య నోరు తెరవలేదు; ఆయన వెళ్లిపోయాడని తెలియగానే మళ్లీ తన పాత పద్ధతులు బయట పెడుతున్నారు. ఇద్దరు సాధారణ వ్యక్తుల మధ్య ఈ ఉదంతం జరిగి వుంటే ఎవరూ పట్టించుకోవల్సిన విషయం కాదది. కాని ఒక ఎమ్మెల్యే మీద పబ్లిక్‌గా దౌర్జన్యం జరిగింది; ఎమ్మెల్యేకే దిక్కు లేకుంటే ఇక మన గతి ఏమని ఎవరికి వారు లక్ష్మయ్యకు పాదాక్రాంతం కావాల్సిందే కదా? ఈ సంఘటన జరిగిందని లక్ష్మయ్యను పట్టుకుని, జైలులో పెట్టి, ఉరి తీయించమని ఎవరూ చెప్పరు. అయితే కనీసం ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి, విచారణ జరపడం అవసరం కాదా? అధికార పార్టీ నేతలను అంత మేర కూడా నొప్పించడానికి పోలీసు భయపడితే ఇక పోలీసు వ్యవస్థ మీద సాధారణ జనానికి నమ్మకం ఎట్లా కల్గుతుంది. అధికారంలో వున్న వారు, పలుకుబడి గల్గిన వారు, డబ్బు విసిరేయగల్గిన వారు ఏ నేరం చేసినా, ఎవరిమీద దౌర్జన్యం చేసినా చర్య వుండదు అనే సూచన ఇవ్వడం కాదా ఇది?

ఈ సంఘటనలో స్పందన చూపవల్సిన బాధ్యత ఎస్పీ మీద ఎంత వుందో, కలెక్టర్ మీద కూడా అంతే వుంది. కాని జిల్లా పరిషత్ సమావేశంలో కృష్ణయ్య ఎంత మొత్తుకున్నా, తతిమా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎంత గగ్గోలు పెట్టినా కలెక్టర్ గారు బెల్లంకొట్టిన రాయి వలె వుండిపోయారే తప్ప ఉలుకు పలుకు చూపలేదు. ఆనాడు అక్కడ వుండిన నోడల్ అధికారి ఇంకా నివేదిక పంపలేదని కుంటి సాకు చూపి తప్పించుకోజూశారాయన. కనీసం నోటి మాటగా కూడా తప్పు చేసిన వారిపై చర్య తప్పదు అని అనలేకపోయాడు కలెక్టర్ గారు. పాలక పార్టీ నేతలు తనకు దేముళ్లతో సమానం అని భావించే తరహా అధికారి వలె వున్నారాయన. ఇదొక్కటే కాదు - జిల్లాలో జరిగే ఏ సంఘటన లోనైనా కలెక్టర్ గారి ధోరణి అట్లానే వుంది. పనికి ఆహార పథకం అమలులో జిల్లాలో వంద కోట్ల స్వాహా అయ్యింది. అది బహిరంగ రహస్యం. చివరకు ముఖ్యమంత్రి కూడా వీడియో కాన్ఫరెన్స్‌లో ఇదే మాట అన్నాడు. అక్కడక్కడా కొందరు పోలీసులు అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్నారు; ఒకటి రెండు చోట్ల జనమే లారీలు అటకాయించి స్వాధీనం చేశారు. కాని ఇట్లా దొరికిన దొంగల మీద కూడా చర్య తీసుకునే ధైర్యం కలెక్టర్ గారికి కల్గడం లేదు.

ఎమ్మెల్యే మీద దౌర్జన్యానికి ఎటువంటి స్పందన లేక పోవడంతో ఆత్మకూరులో లక్ష్మయ్యతో పాటు ఆయన అనుచరులు కూడా రెచ్చి పోతున్నారు. కృష్ణయ్య స్వగ్రామం సర్పంచ్ ఒక దళిత మహిళ. జన్మభూమి సభలో లక్ష్మయ్య అనుచరులు ఆ గ్రామానికి వచ్చి, కట్టల మీద గుడిసెలో వుండవల్సిన దానివి నువ్వు, నీకెందుకు సర్పంచ్ పదవి అని ఎగతాళి చేయడంతో పాటు, బుగ్గ గిల్లి గేళి పట్టించారట. ఈ దౌర్జన్యం సహించలేని ఒక కానిస్టేబుల్ వారిని అటకాయించబోతే, కొట్టి ప్రక్కకు నెట్టేశారట. నేరం చేసిన వారిపట్ల ఉదాసీనంగా ప్రవర్తిస్తే వచ్చే చెడు ఫలితాలివి. ఒక్క నేతలే కాదు, వారి తాబేదార్లు కూడా తమకు పూజనీయులని పోలీసు అధికారులు భావిస్తే ఇక జనాన్ని ఆ దేముడే కాపాడవల్సిన పరిస్థితి కల్గుతుంది. ఎస్పీ గారూ అంత పొరపాటు చేయవద్దు.



అన్నమాచార్య ఆరాధనోత్సవాల్లో సన్మానమందుకొన్న సంఘమిత్ర మాడరన్, ఎస్‌ఆర్‌కె స్కూళ్ల అధినేతలు రవీంద్రరెడ్డి, విజయకుమార్‌రెడ్డి, కృష్ణమూర్తి, ఐటిటి అరవింద్‌లతో కార్యక్రమ నిర్వాహకులు బి.వి.నరసింహం, సుధాకర్‌రాజు, బలరామిరెడ్డి తదితరులున్నారు.

## బదలీలు

2వ పేజీ కొరవ


ఎస్పీ పంపిన జాబితాకు ఆమోద ముద్ర వేసి పంపేవారు. నెల్లూరులో పాతుకపోయి, పోలీసు స్టేషన్లు రౌడీ పంచాయతీ రచ్చ బండలుగా మార్చిన ఎస్‌ఐలు, సీఐలను జిల్లా పొలిమేర్లు దాటించాడు శ్రీనివాసరెడ్డి. కొత్త ఎస్పీ గారుపై అధికారుల పట్ల కొంచెం వినయం చూపి, మాట వినేటట్లు కన్నడ దంతో మొత్తం కథ మారిపోయింది. ఎమ్మెల్యేలు, మంత్రులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ బాధ పడలేక నాలుగు రోజుల నుంచి ఎస్పీ గారు సెలవు పెట్టి వెళ్లి పోయారు.

ఈ బదలీ అరాచకాన్ని సహించవల్సిన అవసరం వుందా ఎస్పీ గారికి? నిజానికి ఆయన ప్రవృత్తికి విరుద్ధం ఇది. ఆయన మొగమాటానికి పోయి సమస్యలు తెచ్చుకోకుండా; తన వాదన పట్ల ఖచ్చితంగా నిలబడితే తప్ప ఈ రాజకీయ దుర్మార్గాలు ఆగవు. అవి ఆగితే తప్ప జిల్లాలో పోలీసు వ్యవస్థ బాగుపడదు.

**జమీన్‌రైతు చందా**

సంవత్సరానికి రూ.150లు
విదేశాలకు రూ. 800లు


# చతుర్థ వర్ధంతి స్మృత్యంజలి



జనన: 24.9.1922 మరణం: 20.6.1998

కీర్తిశేషులు, మాననీయ

# పర్వతరెడ్డి బాబుల్‌రెడ్డి గారు

(మాజీ రాజ్యసభ సభ్యులు, హైదరాబాద్)

మీరు మమ్మల్ని వీడి పరలోకాలకు వెళ్లి 20.6.2002తేది నాటికి నాలుగు సంవత్సరాల కాలం గడిచిపోయింది. అయినా ప్రతినిత్యం మీరు మా స్మృతిపథంలో మెదలుతూనే వున్నారు. మా ప్రతిపనిలో వెన్నుతట్టి ప్రోత్సహిస్తూనే వున్నారు. మీ ఆదర్శాల బాటలో మా ప్రగతికి బాటలు వేసుకొని పయనిస్తున్నాం.

సర్వాంతర్యామి ఆ భగవంతుడు మీ పవిత్రాత్మకు శాంతిని,
మీ కుటుంబానికి మనశ్శాంతిని, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ...

సదా మీ సంస్మరణలో....

కే.శే.డా॥ కేతిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి (మేనల్లుడు)

కుమారులు
కేతిరెడ్డి వేణియర్‌రెడ్డి, B.E.,(USA)
డాక్టర్ కేతిరెడ్డి రామశాయి, M.D.,

కేతిరెడ్డి రామకోటారెడ్డి (మేనల్లుడు)
కేతిరెడ్డి ఉషారాణి
డా॥ కేతిరెడ్డి కళాధర్, M.S.(Surgery)
కేతిరెడ్డి శశిధర్, B.E.,(Computers), M.B.A.

# ఆగమంలేని ఆలయం! క్షుద్రశక్తులకు నిలయం!!



మనుబోలు మండలం అక్కంపేట ప్రాథమికోన్నత పాఠశాలకు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా తన కుమారుని తరపున బీరువాను మండలాధ్యక్షురాలు పద్మకు అందిస్తున్న డిఎంఓ నేత దశరథరామిరెడ్డి. ప్రక్కన ఎమ్మెటి ఉమారాణి

* నేను నెల్లూరియుద్ని. కళ్యాణ మండప నిర్మాణం చేస్తున్నాను. ప్లాను పంపిస్తున్నాను.

జి.గోపీనాథరావు అనంతపురం

మీరు ఆలయంతోపాటు కళ్యాణ మండపాన్ని నిర్మిస్తున్నారు. అయితే రోడ్డు దక్షిణం, దక్షిణంలో చెరువు వుంది. స్థలానికి నైరుతిలో గొయ్యి తీశారు. ఇవన్నీ ఆగమ శాస్త్ర ప్రకారం దోషాలే! ఆలయ నిర్మాణానికి ఆగమం ముఖ్యం. వాస్తుది తర్వాత స్థానం. దీని వల్ల ఆర్థిక దివాలా తథ్యం. వాస్తు శాస్త్రవేత్తకు చూపించి లోపాలు సవరించుకోండి.

## వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్: 338159

వాస్తు సందేహాలకు పాయసం సుబ్రహ్మణ్య మహర్షి పత్రికాముఖంగా సమాధానాలిస్తారు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా -

ఆచార్య సుబ్రహ్మణ్యమహర్షి,
c/o జమీన్‌రైతు,
పొగతోట సెంటర్, నెల్లూరు - 1

* నవరత్నాలు, యంత్రాల ఆయుర్ధాయాన్ని గురించి చెప్పండి?

ఎస్‌వి.శ్రీలక్ష్మి గూడూరు

యంత్రం రెండేళ్లు, నవరత్నాలు నాలుగేళ్లు ఆయుర్ధాయం కలిగివుంటాయి. ఆ తర్వాత వాటి ప్రభావం వుండదు.

* మా యిల్లు మూలపేటలో ఉత్తరంలో మరో ప్లాటు ఖాళీగా వుంది. ప్లాను పంపిస్తున్నాను.

జి.వి.ప్రసాదరెడ్డి నెల్లూరు

ఉత్తరం ఆ విధంగా పెరగకూడదు. మీ యింట్లో నుంచి ఉత్తరం ప్లాటులోకి గేటు అమర్చారు. ఇది తప్పు, మీ యిల్లు మొత్తం ఎగుడు, దిగుడుగా వుంది. మీ ప్లాను చూస్తే భవిష్యత్తులో లేనిపోని ఉపద్రవాలు సంభవించవచ్చు.

* అతనికి ఆడదంటే 'గడ్డిపోచ' పైగా శాడిస్టు వేధిస్తున్నాడు. మార్గం ఏమిటి?

కె.వి.సీత కావలి

శక్తి యంత్ర ప్రతిష్ట మొదటి మార్గం. ఫలితం దక్కకపోతే మహిళా పోలీసు స్టేషన్‌లో భర్తాదు రెండోమార్గం. లాఠీ దెబ్బలు తింటే గాని రోగం కుదరదు.

* మా యింట్లో ఆగ్నేయం మూత


## రెండు కోట్లు బాదుగకు

ముంది వ్యాపార కూడలి నెల్లూరు కావలిది, గర్నం సుందరరామిరెడ్డి బిల్డింగ్, మొదటి అంతస్తులో 2 అరణముల కొట్లు వ్యాపారం, ఆఫీసులకు విడివిడిగా లేక మొత్తంగా బాదుగకు యివ్వబడును.

సంప్రదించండి:
ఫోన్: 335137


సరిగా పనిచేయడం లేదన్నారు. వెంకటగిరిలో ఒకే ప్రాంగణంలోనికి వైద్యశాలలు, మినీ యూనివర్శిటీగా ఎద్యుకేషనల్ కాంప్లెక్స్ తేవాలన్న మాజీ ముఖ్యమంత్రి జనార్దనరెడ్డి ఆలోచన అమలు జరిగి వుంటే వెంకటగిరి ఎంతో ప్రగతి చెంది ఉండేదన్నారు. వెంకటగిరిలో 90లక్షలతో నిర్మించే ఆస్పత్రి భవనాలకు, జొకె పల్లిలో పైలట్ ప్రాజెక్ట్ కింద నీటి పథకానికి మంత్రి శంకుస్థాపన చేశారు. వెంకటగిరి ఆస్పత్రి ప్రాంగణంలో పోస్టుమార్టం షెడ్డు నిర్మాణానికి అయ్యే ఖర్చు తాము భరిస్తామని ఈ సందర్భంగా వెంకటగిరి పోలీసులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ, జడ్పీటిసి బీరం రామదాసు, సినినటి శారద, మండలాధ్యక్షుడు రాజారెడ్డి, సర్పంచి గిరిజాకుమారి తదితరులు పాల్గొన్నారు.

### కెపి కాలువలో శవాలు

కండలేరు పూండి కాలువలో డక్కిలి సమీపాన 32 కిలోమీటర్ వద్ద నరసనాయుడుపల్లి గ్రామం వద్ద గుర్తు తెలియని ఒక వ్యక్తి శవాన్ని ఇటీవల కనుగొన్నారు. 32 సంవత్సరాల వయసు కల్గిన ఈ వ్యక్తి జీన్స్‌ఫాంట్, చొక్కా ధరించివున్నాడు. అతని ముఖం గుర్తుపట్టలేని విధంగా వుంది. శవాన్ని గోనె సంచిలో మూటకట్టి తెలుగు గంగ కాలువలో పారేశారు. ఈ ప్రాంతంలో ఒక్క నెల రోజులలో నాలుగు శవాలు కొట్టుకొచ్చాయి. వీటిలో ఒకటి డక్కిలిలో భర్త పెట్టే కష్టాలు భరించలేక ఆత్మహత్య చేసుకున్న చెలికం బుజ్జమ్మదిగా గుర్తించారు. మరో మూడు శవాలు ఎవరివో ఇంకా తేలలేదు.

### కోవూరు మార్కెట్ కమిటీకి రెండు కోట్లు

కోవూరు మార్కెటింగ్ కమిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు గాను రెండు కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి చెప్పారు. ఆయన సోమవారం కోవూరు మార్కెటింగ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 'గ్రామీణ బందరస్ యోజన' పథకం క్రింద ఒక్కొక్క గోడౌన్ 20లక్షల ఖర్చుతో నిర్మించేందుకు మొత్తం 7 గోడౌన్లు మంజూరు అయ్యాయన్నారు. ఈ నిధులతో అల్లూరు, రాజాపాళెం యార్డుల్లో నాలుగు గోడౌన్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ గోడౌన్ వెయ్యి మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగి వుంటుందన్నారు. రాజాపాళెం మార్కెటింగ్ గోడౌన్ పరిధిలో 51లక్షలతో కాంపౌండ్ వాల్స్, ఇంటర్నల్ రోడ్స్, ఆక్షన్ ప్లాట్‌ఫామ్ మొదలైన పనులు చేపడుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం సన్న, చిన్నకారు రైతులు తాము పండించుకొన్న ధాన్యానికి గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్నారని, వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'రైతు బంధు' పథకాన్ని ఉపయోగించుకోవాలని రైతుల్ని కోరారు. మార్కెటింగ్ గోడౌన్లలో రైతులు పండించిన ధాన్యాన్ని మూడు నెలలు నిల్వ చేసుకోవచ్చని, అప్పటికీ గిట్టుబాటు ధర రాకుంటే మరో మూడు నెలలు వారి ధాన్యాన్ని నిల్వ చేసుకోవచ్చని సూచించారు. గోడౌన్లలో నిల్వ చేసేందుకు రైతుల వద్ద ఎటువంటి ఫీజులు వసూలు చేయడం లేదని, రైతుబంధులో చేరేందుకు రైతులు ముందు కొస్తే ఫోటోలు కూడా కమిటీ తీయించే ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. అంతేకాకుండా రైతులు నిల్వ చేసుకొనే ధాన్యానికి 75శాతం వరకు రుణ సౌకర్యం కల్పిస్తామన్నారు.

### రాపూరు అడవుల్లో వేట

రాపూరు చుట్టు ప్రక్కల వున్న అడవుల్లోని వన్యమృగాలను ప్రతిదినం వేటాడి వాటి మాంసాన్ని చెన్నై తిరుపతిల్లోని ప్రముఖ హోటళ్లకు తరలిస్తున్నారు. ఈ హోటళ్లలో వన్యమృగాల మాంసానికి మంచి గిరాకీ వుండడంతో కొందరు స్మగ్లర్లు కొండ క్రింద గ్రామాల్లోని వేటగాళ్లకు నాటు తుపాకులిచ్చి వేటను కొనసాగిస్తున్నారు. ఇక్కడి అడవుల్లో దుప్పి, కణితి, అడవి పంది, అడవికోళ్లు, కుందేళ్లు, అక్కడక్కడ జింకలు కూడా వున్నాయి. కంచే చేను మేసిన చందాన ఓ అటవీ శాఖాధికారి కూడా ఈ అక్రమ వేటగాళ్లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుండడం వల్ల వీరికి అడ్డు ఆపు లేకుండా పోయింది. జిల్లాకు కొత్తగా వచ్చిన జిల్లా అటవీ శాఖాధికారి వెంకయ్య విధి నిర్వహణలో చురుకైన అధికారిగా పేరుగాంచారు. ఒకసారి ఆయన రాపూరులో వన్యమృగాల వేటను స్వయంగా పర్యటించి పరిశీలిస్తే బాగుంటుంది.

### కామాంధుడైన డాక్టరును అరెస్ట్ చేయాలి

చికిత్స కోసం వచ్చిన మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డ కామాంధుడైన డాక్టరునువెంటనే అరెస్ట్ చేయాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మొగళ్లూరు వెంకట శేషయ్య, బుచ్చి మండల పాన్‌బ్రోకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరివీధి రాధాకృష్ణయ్య, దుగ్గొట్టి హరి ఒక సంయుక్త ప్రకటనలో కోరారు. ఉచ్చ, నీచాలు మరచిన ఇటువంటి డాక్టరు సమాజంలో బ్రతికోండుకు కూడా అర్హత లేదన్నారు. ఈ విషయమై మాట్లాడేందుకు ఆత్మకూరు స్టేషన్‌కు వచ్చిన ఆర్యవైశ్య సంఘం నేతలను పోలీసులు అవమానించడం మంచిది కాదన్నారు. జరిగిన విషయాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### తుజే సలాం!

జయంపు కృష్ణ

అతి సామాన్య కుటుంబంలో పుట్టి
ఆకలికి అర్థం తెలిసిన జగత్ జెట్టి!
అపుల్ పకీర్ జైనులాబ్దిన్ అబ్దుల్
కలాం!
అందుకో మా హృదయ పూర్వక
సలాం-

భారతదేశ క్షిపణి వ్యవస్థ రూపశిల్పి
'పని' తప్ప అన్యం ఎరుగని మీరు
మహాశక్తి
'భారతరత్న' మీకు అత్యున్నత
పురస్కారం
ఇప్పుడు రాష్ట్రపతిగా మీకు మా
నమస్కారం-

ఒక శాస్త్రవేత్తకు దేశ అత్యున్నత
స్థానం
అధిరోహించడం చరిత్రలో
మహోన్నతం
ముందుకు సాగించాలి యీ చైతన్య
మాత్ర
సువర్ణం కావాలి భవితలో మీ
పాత్ర-

## జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

మండలంలో అడనంగా 40 బెల్టు షాపులు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా డ్యాం రోడ్‌లోనూ ఒక బెల్ట్ షాపు పెట్టారు. సెంటర్ కావడం వల్ల ఈ షాపు వద్ద వందలాది మంది గుమిగూడుతున్నారు. ఎక్సైజ్ శాఖాధికారుల అండదండలు పుష్కలంగా వుండడం వల్ల ఈ బెల్ట్‌షాపుపై రైడింగులే జరగడం లేదు. ఈ బెల్ట్ షాపును తొలగించే విషయంలో జిల్లా ఉన్నతాధికారులు శ్రద్ధ తీసుకోకుంటే ఈ ప్రాంతంలో ఎవరూ కాపురాలు చేయలేరు. ఈ పాయింట్‌లో బస్సుల కోసం వేచి చూడలేరు.

### ప్రభుత్వోద్యోగుల పద్ధతి మారాలి

18తేది వెంకటగిరిలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సాల్లో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పాల్గొన్నారు. జొకపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులు చాలినంత జీతాలు తీసుకొంటూ తాము పనిచేసే చోట నివాసం వుండి విధులు నిర్వహించక పోవడంపై అధికారులపై మండిపడ్డారు. బస్సు వేళల ప్రకారం పాఠశాలలు, ఆఫీసులు నడిచే విధానం మంచిది కాదన్నారు. కరీంనగర్ జిల్లాలో ఇప్పటికే పనిచేయని ఉద్యోగులపై 'మా ఊరికి రండి' పేరుతో ప్రజా ఉద్యమం మొదలైందన్నారు. ఈ ఉద్యమం అన్నీ జిల్లాలకు ప్రాకక ముందే అధికారులు మేల్కొనాలన్నారు. చివరికి ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే డాక్టర్లు కూడా తాము పనిచేసే చోట నివాసం వుండక పోవడం దారుణమన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యే నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ ప్రసంగిస్తూ వెంకటగిరి, డక్కిలి ప్రభుత్వ ఆస్పత్రులు

## వారికి లాభం

5వ పేజీ కొరవ

జన్మభూమి స్ఫూర్తితో బీరువాలు తీసిచ్చారు. మనుబోలు మండలంలోని వీరంపల్లిలో 1తేది, అక్కంపేటలో 2తేది, 10తేదిమనుబోలు జూనియర్ కాలేజిలకు కలిపి మూడు బీరువాలను ఇచ్చారు. మనుబోలులో ప్రభుత్వ జూనియర్ కాలేజి నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తే జన్మభూమి పథకంలో భాగంగా భవన నిర్మాణం చేపట్టేందుకు శ్రీనివాసులురెడ్డి సమ్మతి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండలాధ్యక్షురాలు పద్మ, ఎమ్మెటి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లిపై గ్రేసీ గ్యాస్

## పెద్దలు కుదిర్చిన వాడ్నే చేసుకుంటా

హిందీ చిత్రం లగాన్‌లో నటించి విశ్వ విఖ్యాతి గడించిన హీరోయిన్ గ్రేసీ సింగ్ తెలుగులో నటించిన సంతోషం, తప్పుచేసి పప్పుకూడు చిత్రాలు విజయవంతంగా ఆడుతున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ వచ్చిన గ్రేసీసింగ్ తన సినిమాలు ఆదరిస్తున్నందుకు తెలుగు ప్రేక్షకులకు కృతజ్ఞతలు చెప్పింది. మెలో డ్రామాతో సాగే కథా చిత్రాల్లో నటించాలన్నది కోరిక. అలాంటి చిత్రాల్లో అభినయించడానికి ఆస్కారముండే పాత్రలు లభిస్తాయి. ఈ తరహా కథల్లో ఎమోషన్స్ కూడా వుంటాయి. వినోద ప్రధానంగా వుండే కమర్షియల్ చిత్రాలలో సంప్రదాయ బద్ధంగా వుండే గ్లామర్ పాత్రలను పోషిస్తాను. లగాన్ చిత్రం ద్వారా పల్లెటూరి పిల్లగా ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకొన్నాను. ఆ పేరును కాపాడుకొంటూ గ్లామర్‌తో సాగే అభినయ పూర్వకమైన పాత్రలను పోషిస్తానంది. ఇంతకీ పెళ్లెప్పుడు చేసుకొంటారంటే ఇంకా నాకు ఆ వయసు రాలేదు. అందుకే ఆ ఆలోచనలు రావడం లేదు. అయినా మీరు అడిగారు కాబట్టి చెబుతున్నాను. ప్రేమ వివాహం కాకుండా పెద్దలు కుదిర్చిన పెళ్లే చేసుకొంటాను. కాకపోతే అబ్బాయి, అమ్మాయి ముందుగా ప్రేమించుకోవడం వల్ల ఒకరి గూర్చి మరొకరు తెలుసుకొనే అవకాశం వుంటుందని తన మనసులో దాగిన భావాలు వివరించింది.



వచ్చినవాడు సూర్ముడులో లహరి, రాహుల్

# ముదిరిన వారసత్వ పైత్యం

ఎన్టీఆర్ కుటుంబంలో నటనలో వారసత్వ పోరు తీవ్ర రూపందాలుస్తోంది. ఎవరికి వారు తమ కొడుకులను హీరోలుగా చెయ్యాలని సాము గరిడీలు చేస్తున్నారు. హరికృష్ణ రెండో భార్య కొడుకు జూనియర్ ఎన్టీఆర్ సినీ రంగంలో వీర విజృంభణతో నందమూరి వంశంలో కలకలం పుట్టింది. జూనియర్ ఎన్టీఆర్ చివరకు బాలకృష్ణకే సవాలుగా తయారయ్యారు. దీంతో మోహన్‌కృష్ణ కొడుకు తారక రత్నను రంగంలోకి దించి ఒకే దఫా 8 చిత్రాలను ప్లాన్ చేశారు. ఇప్పుడు హరికృష్ణ కూడా తన మొదటి భార్య కొడుకు కళ్యాణ్‌రామ్‌ను హీరో చెయ్యాలని ఉవ్విళ్లూరుతున్నాడు. అమెరికాలో చదువుకొంటూనే కళ్యాణ రామ్ నటనలో శిక్షణ పొందుతున్నాడు. ఆరడుగుల ఎత్తులో అందంగా వుండే కళ్యాణరామ్, జూనియర్ ఎన్టీఆర్‌కు పోటీనో, తారక రత్నకు పోటీనో ఎవరికీ అర్థంకాని హరికృష్ణే చెప్పాలి.

## పదిహేనేళ్లకే ప్రేమలో పడ్డాను

టక్కరి దొంగ తెలుగు చిత్రంలో నటించిన బెంగాలీ భామ బిపాషా బసు తెలివైన అమ్మాయి. చమత్కారి. ఏ విషయమై అడిగినా దాపరికం లేకుండా అన్నీ చెప్పేస్తుంది. 'చేర్ మచాయే షోర్

## ఎన్టీఆర్ అండ్‌కోలో హీరోల ముసలం

చిత్రం షూటింగ్‌లో పాల్గొనను హైదరాబాద్ వచ్చిన బిపాషా షూటింగ్ గ్యాప్‌లో పిచ్చాపాటిగా మాట్లాడింది. చదువుకొనే రోజుల్లో పదిహేనేళ్ల వయస్సులోనే ఓ యువకుడ్ని ప్రేమించాను. కాని తొలి ప్రేమలు చిగురించడం అంత సులభం కాదు కాబట్టి నా ప్రేమ వ్యవహారం కూడా అదే విధంగా తయారయ్యింది. అందుకే అప్పుడప్పుడు ఉత్తమ జీవిత భాగస్వామిని ఇమ్మని కోరుతూ భగవంతునికి ఉత్తరాలు వ్రాసుకొంటున్నానంది. రాత్రుళ్లు నాకు భయంకరమైన కలలు వస్తుంటాయి. చెట్లపై దయ్యాలు, ఆత్మలు కూడా కనిపిస్తాయి. ఆ సమయంలో పళ్లు పటపటమని కొరుకుతుంటానని ఇంట్లో వాళ్లు చెబుతుంటారు. క్రమాగుణం... ఊరికే ఏడ్వడం మానలేక పోతున్నట్లు బిపాషా చెప్పింది.

## పవన్ కళ్యాణ్ ప్రయోగం

హీరోల్లో ఎవరికీ అర్థంకాని హీరో పవన్ కళ్యాణ్ అని చెప్పొచ్చు. ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడకుండా తన పని తాను చేసుకోపోతుంటాడు. ఖుషి చిత్రం విజయమయ్యాక ఆయనే హీరోగా స్వయంగా దర్శకత్వ బాధ్యతలు కూడా నిర్వహిస్తూ జానీ చిత్రాన్ని

కొరవ 11 పేజీలో

# అయ్యో పాపం! రవళి

పెళ్లి సందడి వంటి మెగాహిట్ చిత్రంలో నటించిన రవళి, తెలుగు నిర్మాతలు తెలుగు హీరోయిన్లకు అవకాశాలివ్వడం లేదని పలుసార్లు వాపోయింది. కాని బొద్దుగా వుండే

## హైదరాబాద్ సినిమా వార్తలు

రవళిని హీరోయిన్‌గా పెట్టుకోను ఏ తెలుగు నిర్మాతలూ ముందుకు రాలేదు. దీంతో విసిగి వేసారిన రవళి టివి సీరియల్స్‌లో నటించను సిద్ధపడిపోయింది. తమిళ కథా రచయిత్రి శివశంకరి వ్రాసిన కథల ఆధారంగా 'పబ్బోందిగళ్' పేరిట నిర్మిస్తున్న తమిళ సీరియల్‌లో రవళి ప్రధాన భూమిక పోషిస్తోంది. రవళి అక్క హరిత ఇప్పటికే అటు తెలుగు, తమిళ టివి సీరియల్స్‌లో నటించి మంచి నటిగా నిలదొక్కుకొన్న విషయం పాఠకులకు విదితమే.

## దర్శకుని కోసం అన్వేషణ

హీరో మోహన్‌బాబు ప్రస్తుతం నటిస్తున్న యూత్ బ్రెండ్‌ను బట్టి తన కుమారులిద్దరినీ హీరోలు చేస్తానని ప్రకటించారు. ముందుగా తన రెండో కుమారుడు మనోజ్‌కుమార్‌ను హీరోగా పరిచయం చేస్తూ ఒక చిత్రాన్ని నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. తన కుమారుని హీరోగా నిలబెట్టే బాధ్యతను మంచి దర్శకునికి అప్పచెప్పాలని అన్వేషిస్తున్నారాయన.

# 'అదృష్టం' బాగాలేదండీ

ఆపగింజలో అర్ధభాగం అదృష్టముంటే చాలు అన్ని సుఖ సంపదలు చేకూరుతాయన్న జీవన సూత్రం ఆధారంగా ఒక నిరుద్యోగ అనాథ యువకుడిని అదృష్టం వరించిన విధానంతో సూపర్‌గుడ్ ప్రొడక్షన్స్ సంస్థ 'అదృష్టం' చిత్రం నిర్మించింది. దీని ద్వారా శేఖర్‌సూరి కథకుడుగాను, దర్శకుడుగాను పరిచయమయ్యాడు.

రాజ వంశానికి చెందిన వారసురాలు కీర్తి (గజాలా) తాను కోరుకున్న వాడిని పెళ్లి చేసుకోవాలంటుంది. ఆ దర్పం ప్రదర్శిస్తూ వరుడి ఎన్నికకు పురాణ యుగంలోని రాజకుమార్తెల్లాగా స్వయంవరం ప్రకటిస్తుంది. నిరుద్యోగిగా తిరుగుతున్న తరుణ్ (తరుణ్) ఏదో తప్పిదం చెయ్యటంతో అక్కడి వారు అతన్ని తరుముకుంటారు. తరుణ్ పరుగెత్తి వారి నుంచి తప్పించుకొని స్వయంవరం జరుగుతున్న స్థలానికి చేరుకుంటాడు. అతనూ స్వయంవరానికి వచ్చిన రాజకుమారుడేనని భావించి కీర్తి, "పెళ్లంటే ఏమిటి" - అన్న పిచ్చి ప్రశ్న తరుణ్ మీదికి విసురుతుంది. దానికి సమాధానంగా అందరి సమక్షంలో తరుణ్ కీర్తిని గట్టిగా ముద్దాడుతాడు. అతను తప్పుచేసినట్టు భావించి రాజ కుటుంబీకులు అతన్ని పట్టుకోబోతారు. అతను పరుగెత్తుతాడు. అందరూ అతని వెంటబడతారు. పారిపోయిన తరుణ్‌కు ఆశా (రీమాసేన్) తటస్తపడుతుంది. ఆశాను ఒక క్రైస్తవ యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకోదలచి చర్చికి తీసుకపోతారు. ఆమె చర్చి నుంచి పారిపోతుంది. ఆమెనుతరుముకుంటూ ఆమె ప్రేమికుడు వెంటపడతాడు. తరుణ్ వద్ద ఆశ్రయం పొందిన ఆశా అతన్ని ప్రేమిస్తుంది.




స్మిత (ఆశాసైని) అనే శ్రీమంతుల అమ్మాయి ఏ పూటకు ఎవరు నచ్చితే అతనితో సుఖం పొందాలనుకుంటుంది. ఒక బార్‌లో తరుణ్‌ను కలుసుకొని అతన్ని ఇంటికి తీసుకపోయి అతన్ని రేప్ చేసే ప్రయత్నంలో వుండగా ఆమె భర్త (ఎమ్మెస్ నారాయణ) రావటంతో ప్రయత్నం ఆగటం జరుగుతుంది.

రాజ కుటుంబీకులు వెంటాడి తరుణ్‌ను పట్టుకుంటారు. వారి ఒత్తిడితో తరుణ్ ఆశాను వదిలేసి రాజకుమారి కీర్తిని పెళ్లి చేసుకుంటాడు. అలా అదృష్టం అనాథగా వున్న తరుణ్‌ను వెంటాడి వరిస్తుంది.

కథలో బలం లేదు, అసహజంగా అర్థరహితంగా సాగుతుంది. కథలోని అంశాలన్నీ పేలవంగా వుండటంతో కథ తేలికైపోయింది. స్వయంవరం చాటించటం పాటించటం రాజకుమారిలా కీర్తి రాజభవనం ముందు హెలికాప్టర్ దిగటం ఇది గొప్పగా వుంటాయని దర్శకుడు భావించినట్టుంది. కాని చప్పగా వున్నాయి. ఏ పూటకాపూట ఎవరు నచ్చితే వారితో అనుభవించాలనే స్మిత పాత్ర అసభ్యంగా వుంది. ఆమె తరుణ్‌ను రేప్ చెయ్యాలనుకున్న ప్రయత్నం అడవారిని అవమానపరిచేదిగా ఉంది. ఇంకా కొన్ని సన్నివేశాల్లో సభ్యత, సంస్కారం లోపించాయి. గతంలో మంచి కథలతో చిత్రాలు అందించిన సూపర్‌గుడ్ ప్రొడక్షన్స్ సంస్థ అధినేత ఆర్.బి.చౌదరి ఈ పర్యాయం వెరీ బ్యాడ్ కథను ఎన్నుకోవటం శోచనీయం. పాత్రల మనస్తత్వాలను చిత్రీకరించటంలో దర్శకుడు తెలుగుదనాన్ని విస్మరించాడు.

కొరవ 11 పేజీలో

# తపనలో 'తనూ'

## నటీ, నటులకు మానసిక సంఘర్షణ జాస్తి

మామూలు వ్యక్తుల కన్నా నటీ, నటులకు మానసిక సంఘర్షణలు ఎక్కువగా వుంటాయని సీనియర్ హీరోయిన్ రేఖ చెప్పింది. అయితే తాను మాత్రం వీటికి మినహాయింపు అంటూంది. ఈ విషయమై వివరిస్తూ మిగతా వారిలాగే నటులక్కూడా మనసు, ప్రేమించే హృదయం, మంచి కుటుంబ నేపథ్యం వుంటాయి. నటీనటులు వాళ్లు పోషించే పాత్రలు బట్టి ఆ పాత్రల ప్రవర్తన వారి మీద అనాలోచితంగా ప్రభావం చూపొచ్చు. నా జీవితంలో ఏదైనా నెగెటివ్ సంఘటన జరిగితే, బుర్రలో అది రిజిష్టర్ అయి, భవిష్యత్తులో ఎలా ప్రతిస్పందించాలో గుర్తు చేస్తుంది. గాసిప్స్ వంటివి పట్టించుకోను. ఆయా వ్యక్తుల మనస్తత్వ పరిశీలనకు మాత్రం ఇవి ఉపయోగపడుతుంటాయి. పాజిటివ్‌గా ఆలోచించడానికి, జీవించడానికి తాను ఎక్కువగా ప్రాధాన్యతనిస్తానంది.

ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం, ఆనందం, మనసంతానువ్వే వంటి హిట్ చిత్రాలు హీరోయిన్ తనూరాయ్‌కు తదుపరి అవకాశాలే రావడం లేదు. ఈ విషయమై తనూరాయ్ కూడా బాధపడుతూంది. నేను చేసిన మూడు సినిమాలు సక్సెస్ అయ్యాయి. నటిగా ప్రేక్షకుల నుండి అభినందనలు అందుకొన్నాను. కాని అవకాశాలే రావడం లేదు. కాని మనం ఆశాజీవులు కాబట్టి త్వరలోనే అవకాశాలు వస్తాయనే

## వేషాలకోసం వేదన

అనుకొంటున్నాను. కొన్ని రోజుల తరువాతైనా నేనేమిటో నిరూపించుకొంటాను. తెలుగు నిర్మాతలు, దర్శకులు, నటులు, ప్రేక్షకుల ప్రవర్తన బాగుంటుంది. నిన్నే చేరుకుంటా చిత్రంలో నటిస్తున్న పాట ద్వారా మళ్లీ తెలుగులోకి రాగలమన్న నమ్మకం వుందని, లేకుంటే బాలీవుడ్‌కు అవకాశాలు వెతుక్కొంటూపోక తప్పదంటూంది.

# నాగఫలాలు

22.6.2002తేది నుండి 28.6.2002తేది వరకు వృషభంలో శని, రావు, బుధులు; మిథునంలో రవి, కుజ, గురువులు; వృశ్చికంలో శేతువు; కర్కాటకంలో శుక్రుడు; కర్కాటక, సింహ, కన్య, తులలలో చంద్రుడు.



## మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

అనుకున్న పనులకు కొద్ది ఆటంకాలు వచ్చినా మళ్లీ సర్దుకుంటాయి. వారం మధ్యలో శుభవార్తలు వింటారు. వ్యాపార, వ్యవసాయ రంగాలలో కొద్ది ఇబ్బందులు, నష్టాలు ఉండవచ్చును. శుభకార్య నిర్ణయాలు జరుగుతాయి. రాజకీయ పలుకుబడి, న్యాయపరమైన నిర్ణయాలలో అనుకూలత, ఆర్థికంగా బలపడానికి అవకాశాలు లభిస్తాయి. నూతన వస్తు, వాహనాలు కొంటారు. బంధువుల రాకపోకలుంటాయి. కొద్దిపాటి ఆరోగ్య లోపం ఉంటుంది. ఉద్యోగులు కొంత ఇబ్బందులు పడతారు.



## వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

ఆర్థికస్థితి బాగుంటుంది. వాహనాలు, స్థలాల కొనుగోలు ప్రయత్నాలు, ఇతరులకు సహాయపడటం చేస్తారు. బాకీలు కొంత వరకు లభిస్తాయి. ఉద్యోగార్థులకు చిన్న అవకాశాలు, శుభకార్య ప్రయత్నాల అనుకూలత, రాజకీయ పలుకుబడి బాగుంటుంది. ప్రయాణాలు అనుకోకుండా ఏర్పడతాయి. ఉద్యోగ బాధ్యతలు నిర్వహణలో గుర్తింపు, రాజకీయ పలుకుబడి పెరగడం ఉంటుంది. కొద్ది ఆరోగ్య లోపం ఉంటుంది. బంధు మిత్రుల రాకపోకలు, కొత్త పరిచయాలుంటాయి.



## మిథునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగున్నా, వాణిజ్య వర్గాలకు మాత్రం కొంత చిక్కులు, అధికారుల వల్ల సమస్యలుంటాయి. అనవసర సంఘటనలలో చిక్కుకొంటారు. రావలసిన బాకీలు, అందవలసిన రుణాలు అందుతాయి. ఉద్యోగులు అధికారుల వల్ల చిక్కులలో పడతారు. రాజకీయ ప్రాబల్యానికి అడ్డుతగిలే సన్నివేశాలు జరగవచ్చును. క్రయవిక్రయాలలో లాభాలుంటాయి. అనుకూలంగా తలచినపనులు సాగుతాయి. ప్రయాణాలు తప్పవు. శుభకార్యాలలో పాల్గొంటారు. సన్నిహితులలో కొద్ది విభేదాలువచ్చినా సర్దుకుంటాయి.



## కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేషలు)

ఆర్థికపరంగా కొంత ఇబ్బందులు ఇంకా ఉంటాయి. కాని డబ్బు ఏదో విధంగా సర్దుబాటై పనులు జరుపుకొంటారు. పనులు సులభంగా అనుకున్నట్లు జరగక వత్తిడి పెడతాయి. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త. ఉద్యోగార్థులు బాగాప్రయత్నాలు చేయకతప్పదు. అధికారులవత్తిడి, పనిభారం ఉద్యోగులకు తప్పదు. శుభకార్యాలలో పాల్గొనడం, కొత్త వస్తులాభం ఉంటుంది. అనవసర వ్యవహారాలు ఎదుర్కొనవలసి వస్తుంది. వ్యవసాయ, వ్యాపార రంగాలలో రుణాలు పొందుతారు.



## సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1పాదం)

కొన్ని అదనపు ఖర్చులు ఏర్పడినందు వల్ల డబ్బు విషయంలో ఇబ్బందులుంటాయి. కాని వాటిని అధిగమించి ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగులు సహచరులతో విభేదాలు రాకుండా చూసుకొనాలి. కొత్త పనులు ప్రారంభించే అవకాశాలు లభిస్తాయి. వాహన రిపేర్లు, వస్తువుల కొనుగోలు ఎక్కువగా ఉంటుంది. కుటుంబ అనారోగ్య ఖర్చులు, శుభ కార్య ఖర్చులు ఏర్పడతాయి. విద్యార్థులకు, ఉద్యోగార్థులకు అనుకూల పరిస్థితులుంటాయి. రాజకీయ వర్గాల వారికి అన్ని విధాల పైచేయిగా ఉంటుంది.



## కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

ఆర్థికం పరిస్థితులు బాగుంటాయి. ఆదాయం పెరుగుతుంది. సొంత పనులు జరగడంలో కొద్ది ఆలస్యం ఉంటుంది. రాజకీయ వర్గాలకు సొంత వర్గంలో సమస్యలు వస్తాయి. ఉద్యోగులకు పై అధికారుల సహకారం బాగుంటుంది. విద్యార్థులకు, ఉద్యోగార్థులకు కొంత ఆశాజనకంగా సాగుతుంది. బిడ్డల వల్ల కొద్ది ఖర్చులుంటాయి.

## పంచాంగం

తేది 22 శనివారం ఆర్ద్ర కార్తె ప్రారంభం.

ముహూర్తాలు

తేది 26 బుధవారం రాత్రి 12.08గంటలకు మానలగ్నాన వివాహ, గృహప్రవేశాలకు.

తేది 27 గురువారం ఉదయం 8.34గంటలకు కర్కాటకలగ్నాన వ్యాపార, వివాహాది శుభకార్యాలకు సుముహూర్తాలున్నాయి.

జూన్ తిథులు


జ్యేష్ఠశుద్ధ

| | | | |
|---|---|---|---|
| తేది 22 | శని | ద్వాదశి | రా 7.42గం.వ |
| | తరువాత | త్రయోదశి | రా 5.42గం.వ |
| తేది 23 | ఆది | చతుర్దశి | రా 3.57గం.వ |
| తేది 24 | సోమ | పౌర్ణమి | రా 2.50గం.వ |

జ్యేష్ఠ బహుళ

| | | | |
|---|---|---|---|
| తేది 25 | మంగళ | పాడ్యమి | సా 2.15గం.వ |
| తేది 26 | బుధ | విదియ | రా 1.50గం.వ |
| తేది 27 | గురు | తదియ | ప 2.30గం.వ |
| తేది 28 చతుర్థి | | | శుక్ర రా 3.15గం.వ |

స్వయంపాకుల శ్రీనివాసులు, ఎం.ఎ.



## తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

వ్యాపార రంగంలో కొద్ది ఆర్థిక ఇబ్బందులు ఏర్పడవచ్చు. సామాన్య ఆదాయానికి లోపంరాదు. ఆర్థికాభివృద్ధికి చేసే ప్రయత్నాలు, దూర ప్రయాణ అవకాశాలు పెంచుకొని వీటిని ప్రజా వేడుకలు చేయాలి.

విశాఖపట్నం ఎం.రామ్మూర్తి



## వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఇంటా బయట వ్యవహారాలు మానసిక బాధను కలిగిస్తాయి. అధికారుల నుంచి సమస్యలు ఎదురౌతాయి. ఉద్యోగులు అన్నివిధాల నలుగుతారు. కుటుంబ ఖర్చులు, కుటుంబ సభ్యుల వల్ల డబ్బు నష్టం ఉంటుంది. రాజకీయ వర్గాల వారికి పోటీ బాగుంటుంది. శుభకార్య నిర్ణయాలు వాయిదాపడతాయి. స్థిరాస్తులు, పెట్టుబడుల నుండి ఆదాయంలభిస్తుంది. పనులు సరిగా జరగక ఆందోళన ఉంటుంది. ఉద్యోగార్థులు బాగా ప్రయత్నాలు చేయాలి.



## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

శ్రమకు తగ్గ ఆదాయంరాదు. ఆర్థికంగా సర్దుబాట్లు, రుణాలు చేసి పనులు జరుపుకొనాలి. కుటుంబ, బంధువర్గ సభ్యులకు ఆరోగ్యం సరిగా ఉండదు. కుటుంబ వ్యవహారాలు, న్యాయపరమైన నిర్ణయాలు ఆందోళనకలిగించవచ్చు. రాజకీయ ప్రాబల్యం పెరుగుతుంది. మాపనుల వల్ల అపనిందలు పడవలసి రావచ్చును. సోదర బంధువర్గాలలో అనుకూలత ఉండదు. అధికారుల అనుకూలత బాగున్నా ఉద్యోగులు పనుల వత్తిడికి బాధలు పడతారు. అనుకున్నంత సులభంగాపనులు జరగవు.



## మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ, ధనిష్ఠ 1,2పాదాలు)

కుటుంబంలో వున్న అపోహలు, వెనుకబడగలవు. అనుకోని అవసరాలకు రుణాలు చేయవలసి వస్తుంది. ఉపాధి అవకాశాలు వాయిదాపడతాయి. అధికారుల సహకారం, ఆదరణబాగుండి, ఇంకా ఎక్కువ పనులు ఉద్యోగులు చేయవలసి వస్తుంది. వారాంతంలో సన్నిహితులతో తగాదాలు, ప్రయాణాలు ఉంటాయి.



## కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

ఆర్థికాభివృద్ధికి చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. అప్పుల వ్యవహారాలు నిర్ణయాలు కాగలవు. శుభకార్య ప్రయత్నాలలోగాని, వ్యవహారాలలో గెలుపుకు చేసే ప్రయత్నాల గురించి కాని అనుకూల వార్తలందుతాయి. వ్యాపార పెట్టుబడి రంగాలలో భాగస్వామ్యం, ఆదాయం పెరుగుదల ఉంటుంది. ఉద్యోగులు ఆదాయం పెంచుకొనడం, గుర్తింపు పొందడం చేస్తారు. కుటుంబ ఆత్మీయులకు కొద్ది ఆరోగ్యం లోపించవచ్చు. ఇతరులకు డబ్బు రూపంలో, వాగ్రూపంలో సహాయపడతారు.



## మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

దూర ప్రాంతాలకు ప్రయాణ అవకాశాలు వస్తాయి. రావలసిన బాకీలు కొంత పరిష్కారం కాగలవు. శుభకార్యాలలో పాల్గొంటారు. వస్తు వాహనాలు సమకూర్చుకొనే ప్రయత్నాలుంటాయి. ఆర్థికస్థితి బాగుంటుంది. కాని అసంతృప్తిని ప్రదర్శిస్తుంటారు. రాజకీయ పలుకుబడి పెరుగుతుంది. అధికారవర్గం వద్ద గుర్తింపు, పెండింగ్ పనులు ముందుకు సాగడం, స్థాన మార్పుకు అవకాశాలు వస్తాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది.

# జనవాణి

3వ పేజీ కొరవ

## జాతీయ ఉత్సవాలు ప్రజావేడుకలవ్వాలి

ఆగస్టు 15, జనవరి 26 తదితర జాతీయ దినోత్సవాల్లో పాల్గొనేందుకు ఇటీవల కాలంలో సీనియర్ సిటిజన్లకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి ఆహ్వానాలు అందడం లేదని ఇటీవల జమిన్ రైతు జనవాణిలో సీనియర్ అడ్వకేట్ అనంతరామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఆహ్వానాల పంపిణీకి అధికార పార్టీకి ఎటువంటి సంబంధం వుండదు. ఏ పార్టీ అధికారంలో వున్నా ఆహ్వానాలు పంపేది కలెక్టరు కార్యాలయమేనని గమనించాలి. కలెక్టరేట్‌లో వున్న మెయిలింగ్ లిస్ట్‌ను ఎప్పటికప్పుడు తాజాగా సవరిస్తుంటే విమర్శలకు తావుండదు. గతంలో పెద్దలు, పౌరులకు ఆహ్వానాలు వున్నా, లేకున్నా ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనేవారు. నేడా పరిస్థితులు లేవు, మారాయి. పాత తరం దాదాపుగా గతించింది. మిగిలిన కొద్ది మందిలో నిర్లిప్తత చోటు చేసుకొంది. నేటి తరానికి స్వాతంత్ర్యం ఓ పాత కథ. జీవన సమరంలో మునిగితేలే సామాన్య ప్రజలకు ఈ ఉత్సవాల పట్ల ఉత్సాహం లేదు. బాధ్యతకల్గిన అధికార, అనధికారులు ప్రజా ప్రతినిధులలో ఎంత శాతం మంది ఈ ఉత్సవాల్లో పాలుపంచుకొంటున్నారో నిజాయితీగా చెప్పమనండి. ఈ పరిస్థితులలో ఈ ఉత్సవాలకు జనసమీకరణ ఎలా జరగాలన్నదే అసలు సమస్య. జాతీయ పండుగల పట్ల జనం ఆరాధనా భావం

కావలి పి.వి.నరసింహాచార్యులు

## మే.గో.రె చేసిన మేలు

మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ఇటీవల మరణించారు. ఆయన అరుదైన రాజకీయవేత్త. 1972లో జడ్పీ ఛైర్మన్‌గా వున్నప్పుడు అందరూ సమితి అధ్యక్షులు కలుపుకొని, నెల్లూరు రైతులను ఒక ప్రత్యేక రైలులో ఢిల్లీ తీసుకెళ్లారు. సోమశిల ప్రాజెక్టును మంజూరు చేయమని అప్పటి ప్రధాని ఇందిరా గాంధీని స్వయంగా కలసి అభ్యర్థించారు. ఈ యాత్రలో ఒక సభ్యునిగా నేను ఇందిరా గాంధీని చూడడంతో పాటు చండీఘర్‌లోని అసెంబ్లీ భవనం, బాక్రానంగల్ ప్రాజెక్ట్ ను ఈ రోజుకు మరచిపోలేకున్నాను.

గంగవరం జి.రామకృష్ణప్రసాద్

## పారిశుధ్యం ప్రధాన రోడ్లకే పరిమితమా?

నెల్లూరు మునిసిపల్ కమిషనర్ పట్టణంలో పారిశుధ్య విషయంలో మంచి ఫలితాల సాధన కోసం అర్ధరాత్రి పూట పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఘనంగా ప్రకటించారు. ట్రంకురోడ్డు తోపాటు, విఐపిలు, జిల్లా అధికారులు నివాసముండే ప్రాంతాల్లో మాత్రం ప్రతినిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. బాలాజీనగర్ గాంధీనగర్, హరనాథపురం, వెంకటేశ్వరపురం, కిసాన్‌నగర్ వంటి మారుమూల ప్రాంతాల్లో రోడ్లు చిమ్మే వాళ్లే లేరు. కమిషనర్ గారు తన మదిలోని ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని పట్టణంలోని మారుమూల ప్రాంతాలకు విస్తరింపజేస్తే బాగుంటుంది.

నెల్లూరు టి.వి.నారాయణ

## సుబ్బారావు మంచి జర్నలిస్ట్

మే 31నాటి జమిన్‌రైతులో పత్రి సుబ్బారావు 24తేది కాలధర్మం చెందినట్లు వ్రాస్తూ పాతతరం, నిజాయితీగల పాత్రికేయులు ఇకలేరని చక్కగా వ్రాశారు. ఒంటిపూట భోజనంతో ఒంటరి జీవితం గడిపిన సుబ్బారావు గారు నిత్యఖద్దరు ధారి. ఒక వ్యక్తి ఇంత నిరాడంబరంగా తన ఉనికి సాగించగలడన్న దానికి సుబ్బారావు గారు తార్కాణం. పరిచయస్థులెవరు కన్పించినా ఎంతో ఆప్యాయంగా పలకరించేవారు. 98 సంవత్సరాలు జీవితం వెనుక ఆయన నిత్య సంతోషిగా వుండడం ఒక కారణం కావచ్చు. మెయిల్ కరస్పాండెంట్‌గా ఆయన రాజీలేని రిపోర్టింగ్ చేసి పాత్రికేయుల్లోనే గాక, రాజకీయ వాదుల్లోనూ గౌరవాభిమానాలు పొందారు. వారి ఆత్మకు శాంతి కల్గాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

నెల్లూరు శారదాకుమార్

# 50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

నుండి ట్రాఫిక్‌ఆపివేస్తారని తెలుస్తున్నది.

### పల్లెటూళ్లు

రెండు మాసాలుగా ఋచ్చిరెడ్డి పాళెం ప్రాంతంలో కిటికీలు వూడబెరికి, కన్నాలు వేసి దొంగతనాలు ఎక్కువగా జరుగుతుండినవి. కోవూరు సర్కిల్ ఇన్స్‌పెక్టరు ఒక వారం రోజుల పాటు దాడులు చేసి, పాత నేరస్తులను విచారణ జరిపిన ఫలితంగా రెండు దొంగల ముఠాలు, దాదాపు ఐదు, ఆరువేల రూపాయల సొత్తు పట్టుబరచుకొన్నారు. ఈ సందర్భంలో పేరుపొందిన అల్లూరు పాత గజదొంగ తుపాకుల నరసిగాడు, కన్నాలు వేయడంలో నేర్పరి లేబూరు లోకుశంకరరెడ్డి; అన్నారెడ్డిపాళెం మావెల వెంకయ్య, మానిమాల మునిస్వామి; ఋచ్చి గుండం సుబ్బయ్య, అమలూరి రామచంద్రుడు; సిద్ధిపురం కొమ్మి సుబ్బడు వగైరా ఏడు మందిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తున్నది.

-ఉ.వి

# తెలుగు కవుల రేఖా చిత్రం!

మంతువ శ్రీ అనే కలం పేరుతో ప్రసిద్ధి చెందిన డాక్టర్ మంతువ నరసింహా రావు - తెలుగు కవులపై తనకు గల అపూర్వ అభిమానాన్ని ఆవిష్కరించే చిరు కథల పుస్తకమే 'నా తెలుగు కవితా కుమారి'.

ఈ పుస్తకం ముఖపత్రం తెలుగు తల్లి చిత్రం - ఆమెను పరివేష్టించి కవితయే తమ స్వరూపమైన పూర్వకవుల ఊహాముఖ చిత్రాలు అధునాతనుల వాస్తవ ముఖ చిత్రాలు ఆకర్షణీయంగా ముద్రించబడ్డాయి. పృష్ఠ పత్రం కూడా కళాత్మకంగా తీర్చబడింది.

**గ్రంథ సమీక్ష**

**నా తెలుగు కవితా కుమారి**

రచయిత

**డాక్టర్ మండువ నరసింహారావు**

సమీక్షకుడు

**దుగ్గిశెట్టి వేంకటరమణయ్య**

ప్రతులకు: కమలా పబ్లికేషన్స్,
C/o. కమలా నర్సింగ్ హోం,
గుంటూరు రోడ్డు, ఒంగోలు.

వెల: 25/-

పుస్తకంలో కవుల రేఖా చిత్రాలు ప్రక్కనే వారి కవిత్వంపై రచయితకు గల అభిమానం తెలిపే చిరువచన కవిత్వం వుంది. ఈ సంపుటిలో 36 మంది కవులను గురించి రచయిత ప్రశంసిస్తూ వ్రాసిన కవితలున్నాయి.

రచయిత అభిప్రాయాన్ని వ్యక్తపరచే కవితలు కొన్ని కృష్ణరాయల ఆముక్త మాల్యదను గూర్చి

"కృష్ణరాయల్మహోల
గుండెలంచున ప్రోగే
అష్టదిగ్గజ కళా
ఆముక్తమాల్యద
కృష్ణకాన్తిని గురించి చెబుతూ
భావకవులకు నేత
భావి కవులకు మేత" అన్నారు.


నండూరు - ఎంకి పాటల గూర్చి ప్రస్తావిస్తూ 'ఎంకి పాటల తావు - గుండె ఊసుల కొలవు' అన్నారు. కవి నాగభైరవను గూర్చి చెబుతూ 'కవన విజయమే - తనకు భువన విజయ మన్నారు. గోపీ కవిత 'తంగేడుపూల' సోయగంతో పోల్చారు మండవశ్రీ. ఆయా కవుల కవిత్వాత్మలను తాను ఆకళించు కొని మనకు వ్యక్తపరచారు. తాను మెచ్చిన కవుల మెచ్చుకుంటూ ముచ్చటైన పలుకు లతో ముక్తసరిగా కూర్చిన వచన కవితా సంపుటం ఈ పుస్తకం చదువ దగినది. పొందదగినది.

రాష్ట్రంలో ఎందరో లబ్ధప్రతిష్టులైన కవులున్నారు. స్త్రీ కవయిత్రులున్నారు. వారిని వర్ణిస్తూ తన కవితకు వన్నె గూర్చి త్వరలో రచయిత మరో కవితా సంకలనాన్ని వెలువరిస్తారని ఆశిద్దాం.

## నెల్లూరుసంగతులు

4వ పేజీ కొరవ

రాజరాజేశ్వరి గుడి ఎదుట ఖాళీగా వున్న మునిసిపల్ స్థలాలను కొందరు వ్యక్తులు దురాక్రమించి అంగళ్లు కట్టుకొంటున్నారు. గుడి వద్ద పార్కింగ్‌కు స్థలం లేక పోవడం వల్ల నిత్యం ట్రాఫిక్ స్తంభించి పోతోంది. దురాక్రమణ తొలగిస్తే ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్‌కు వినియోగించుకోవచ్చు. కోటమిట్టలోని సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయం సమీపంలో రోడ్డు ప్రక్కనే వున్న లక్షల రూపాయల విలువైన మునిసిపల్ స్థలాన్ని మాజీ మునిసిపల్ వైస్‌ఛైర్మన్ దురాక్రమించడం విశేషం. ఆర్టీసి బస్టాండ్ సమీపంలో రమేష్‌రెడ్డినగర్ వెళ్లే దారిలో ముందు వరుసలో వున్న స్థలాన్ని ఒక వ్యక్తి దురాక్రమించి ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ కట్టేశాడు. మాగుంట లే అవుట్‌లో ఇటీవల కట్టిన కళ్యాణ మండప యజమాని విలువైన మునిసిపల్ స్థలాన్ని దురాక్రమించి కారు పార్కింగ్‌కు వాడుకొంటున్నారు. మినీ బైపాసురోడ్డులో కడుతున్న తెలుగుదేశం పార్టీ ఆఫీసు నిర్మాణానికి సైతం విలువైన మునిసిపల్ స్థలాన్ని ఆక్రమించిన విషయం అందరికీ తెలిసిందే. కాని ఈ విషయాలేవీ కమిషనర్ పట్టించుకోకుండా పెంచిన పన్నులు కట్టాల్సిందేనని హఠం పట్టి ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నారు. మునిసిపల్ పాలక వర్గం నిత్యం రచ్చలు, రావిళ్లతో కాలక్షేపం చేయకుండా తాము బాధ్యులుగా వున్న సంస్థ ఆస్తుల దురాక్రమణను ఆపే ప్రయత్నం చేయాలి.



నెల్లూరు రాయాజీవీధి దుర్గా చంద్రభూషణం కుమార్తె లక్ష్మీగాయత్రి, శ్రీనివాస్‌శివకుమార్‌ల వివాహం 5తేది రంగనాయకులపేట బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది.

## నిప్పో ఫ్యాక్టరీకి అవార్డు

ఐఎస్ఓ 14001 ప్రమాణాలను సంతృప్తిపరస్తూ పర్యావరణ పరిరక్షణ చేస్తున్నందు అంతర్జాతీయ ప్రామాణిక సంస్థ టియుసి నుండి బ్యాటరీ ఉత్పత్తిదారులలో ప్రథమ బహుమతిని నెల్లూరు నిప్పో ఫ్యాక్టరీ పొందింది. ఈ అవార్డును 5తేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నిప్పో జెపాండి సోయి మత్సు, సిజిఎం సుబ్బారావు అందుకొన్నారు. పర్యావరణానికి హానికలిగించే జల, వాయు, కాలుష్యాన్ని నిరోధించడానికి నిప్పో ఇతోధికంగా కృషి చేసిందనారి. జింకుతో కూడిన జల కాలుష్య నివారణకు ట్రీట్‌మెంట్ ప్లాంటును ఏర్పాటు చేసింది. భూగోళ ఉష్ణోగ్రతను పెంచే కార్బన్ డయాక్సైడ్ విడుదలను నియంత్రిస్తూ వివిధ చర్యలను చేపట్టింది. నిప్పో ఫ్యాక్టరీలో ఉద్యానవనం చూపరులను ఆకట్టుకోవడంతోపాటు పర్యావరణానికి ఎంతగానో తోడ్పడిందనారి. నిప్పో అధినేత ఓబుల రెడ్డికి పర్యావరణంపై వుండే ప్రేమ వల్లే సంస్థ ఇటువంటి అవార్డులు అందుకోగలుగుతున్నది.

## పెన్షనర్లను ఇబ్బంది పెట్టకండి

పెన్షనర్లకు 2001 జూలై నుండి ఇవ్వాల్సిన కరువు భత్యం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక పోవడం పట్ల ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు ప్రకటించిన కరవు భత్యం ఇవ్వక పోవడం వల్ల నాలుగు లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆర్థిక ఇబ్బందుల తోపాటు మానసిక వేదనకు గురవుతున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య చికిత్స నిమిత్తం చెల్లించే మొత్తాన్ని ఉద్యోగులకు లక్ష రూపాయల వరకు రీ ఇంబర్స్‌మెంటును పెంపుదల చేస్తూ ఈ పెంపకం రిటైర్డ్ ఉద్యోగులకు అనువర్తించదని, మరొక సారి పెన్షనర్లపై వివక్షత చూపిందని వాపోయారు. పెన్షన్‌తోపాటు, వైద్య చికిత్సలో అవకాశం కల్పించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి పెన్షనర్లు పోస్టుకార్డులు వ్రాయాలని జిల్లా రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి.జితేంద్రనాథ్‌బాబు కోరుతున్నారు.

## సిద్ధార్థ ఆర్ట్స్ అకాడమీ దశమ వార్షికోత్సవం

సిద్ధార్థ ఆర్ట్స్ అకాడమీ దశమ వార్షికోత్సవం జూన్ 22తేది టౌన్ హాల్‌లో జరుగుతుంది. సభకు కాటంరెడ్డి వెంకటరామిరెడ్డి అధ్యక్షత వహిస్తారు. సర్వోదయ కాలేజి లెక్చరర్ కుమారి గిరిజ జ్యోతి ప్రజ్వలన చేస్తారు. రంగస్థల నటులు ఎం.ఎ.ఖాదర్, బి.అబ్బయ్య ముఖ్యఅతిథులుగా విచ్చేస్తారు. నంది అవార్డు పొందిన నాటక రచయిత తిరుపతి హరగోపాల్, దర్శకుడు బొల్లినేని గోపాలకృష్ణయ్య చౌదరి, సభల నిర్వాహకుడు బి.వి.నరసింహంను సన్మానిస్తారు. సభానంతరం కృషితో నాస్తి దుర్భిక్షం నాటికను ప్రదర్శిస్తారని కార్యక్రమ నిర్వాహకుడు జడ్.నవనాథరావు చెప్పారు.

## ఏయూ సెట్‌లో నెల్లూరీయుల ప్రతిభ

ఆంధ్రా యూనివర్శిటీ నిర్వహించిన ఏయూ సెట్2002 ఎంటెక్ కంప్యూటర్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో నెల్లూరుకు చెందిన బి.ఈశ్వర బాబు ఐదవ ర్యాంకు సాధించాడు. ఈ యూనివర్శిటీ నిర్వహించిన ఎంఎస్‌సి కంప్యూటర్ సైన్స్ ఎంట్రన్స్‌లోనూ నెల్లూరు విద్యార్థులు ఆర్.కళ్యాణ్ చక్రవర్తి(14), పి.సుబ్బారెడ్డి(18), ఎన్.కృష్ణకుమార్ 34వ ర్యాంకు సాధించారు. వీరంతా పొగతోటలోని కోస్టల్ కంప్యూటర్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నారు



కలవకూరు శ్రీనివాసులురెడ్డి (రవిశర్) కుమార్తె, అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వర్షితారెడ్డి; అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వాసుదేవరెడ్డిల వివాహం 20తేది నెల్లూరు మహేశ్వరి కళ్యాణమండపంలో జరిగింది.

## అన్నమాచార్య ఆరాధనోత్సవాలు

వాగ్గేయకారుడు, తాళ్లపాక అన్నమాచార్యుల 594వ జయంతి మహోత్సవాలు 15, 16తేదిల్లో టౌన్‌హాల్‌లో ఘనంగా జరిగాయి. 15తేది సాయంత్రం అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు సప్తగిరి సంకీర్తనలు గోష్ఠిగానం కావించారు. పావని రెసిడెన్సీ అపార్టుమెంటుల నిర్మాత పావని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, పావని రెసిడెన్సీ ఎం.డి.రాఘవరావు, నటుడు తిరుపతి హరగోపాల్, నెక్ కో ఆర్డినేటర్ బలరామయ్యనాయుడు, హైదరాబాద్‌కు చెందిన ఎ.సుదర్శన్ తదితరులు మాట్లాడారు. అనంతరం గుంటి నాగేశ్వరరావు నాయుడు భక్తి పారవశ్యంతో గావించిన కీర్తనల ఆలాపన మోహనాకర్షణగా నిలిచింది. కుమారి బివిఎన్ సౌమ్య నృత్యం సభకు శోభను చేకూర్చింది.

16తేది ఎన్.మణి, బాబుశెట్టి గాత్రకచ్చేరి శ్రోతలను ఆనంద పరవశులను చేసింది. అనంతరం జరిగిన సభకు ఐటిఓ అరవింద్ అధ్యక్షత వహించారు. ఎస్ఆర్‌కె, మాడరన్, నేతాజీ పైలెట్ స్కూల్స్ అధినేతలు కృష్ణమూర్తి, విజయకుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతమయ్యేందుకు ఆరాధనా కమిటీ అధ్యక్షులు కె.వి.సుధాకర్‌రాజు, కార్యదర్శి బి.వి.నరసింహం శ్రమించారు.

## చిత్రసమీక్ష

9వపేజీ కొరవ

పాశ్చాత్య ధోరణి అనుసరించాడు. ఛేజింగ్ కోసం చాలా కార్లు, జీపులు, బస్సులు, ఇతర వాహనాలు వాడి హైలెట్ చెయ్యాలనుకున్నాడు దర్శకుడు. కాని ఇలాంటి వాహనాల ఛేజింగులు ఇది వరకే కొన్ని చిత్రాల్లో వుండటంతో ఈ ఛేజింగ్ అప్‌సెట్ అయ్యింది. ప్రేక్షకుల అభిరుచిని అందుకోలేక పోయింది. తరుణ్ బాగా నటించాడు. ఆశాపైని, గజాలా, రీమాసేన్ పాత్రల్లో స్పష్టత లోపించటంతో వీరు శృంగారం ప్రదర్శించి సరిపెట్టుకున్నారు. కొత్త సంగీత దర్శకుడు దివా పాటలకు కూర్చిన సంగీతం కమ్మగా వుంది. నేపథ్య సంగీతం బాగా కుదిరింది. పాటలూ సాహిత్యపరంగా బాగున్నాయి. మోహన్ వంశీ మాటలు పొట్టిపొట్టిగా పొట్టివాడు గట్టివాడన్నట్టు దిట్టంగా వున్నాయి. పాటల దృశ్యాలను కెమరామెన్ శ్యాం.కె. నాయుడు దేదీప్యమానం చేశాడు. బ్రహ్మానందం, ఎం.ఎస్.నారాయణ హాస్యంతో నవ్వుకోవచ్చు. కథ ఎలా వున్నా, వీటి కోసం సినిమా చూడొచ్చు.

## పైత్యం

9వ పేజీ కొరవ

తీస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌లో యూరి 435, యూరి 535, బి4డబ్ల్యు కెమెరాలు వుపయోగించేందుకు ప్రయత్నించడంతోపాటు హాలీవుడ్‌లో ప్రాచుర్యంలో వుండే స్నాట్ డబ్బింగ్‌ను తన చిత్రంలో ఉపయోగించుకోవడానికి సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలిస్తున్నారు. ఈ కెమెరాలలో చిత్రీకరణ వల్ల షూటింగ్ సమయంలో ఆర్టిస్టులు చెప్పే డైలాగులే సినిమాలో వుంటాయి. దీనితో మరెన్నో కొత్త ప్రయోగాలు జానీ చిత్రంలో కనిపిస్తాయి.

## రిచా రీ ఎంట్రీ

నువ్వేకావాలి చిత్రంలో హీరోయిన్ రిచా ఆ చిత్ర విజయం తర్వాత తెలుగులో అగ్రహీరోయిన్‌గా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొని పరిశ్రమలో నిలదొక్కుకొంటుందని అందరూ ఊహించారు. కాని ఆ చిత్రం తర్వాత ఆమె నటించిన చిత్రాలన్నీ ఫ్లాప్ కావడం ఆమె బొంబాయి వెళ్లి పోయింది. కాని నువ్వేకావాలి చిత్రానికి అసోసియేట్ నిర్మాతగా వ్యవహరించిన రవికిషోర్, రమణ దర్శకత్వంలో తీయబోతున్న చిత్రంలో మళ్లీ రిచాను హీరోయిన్‌గా బుక్ చేశారు. దివాకర్‌బాబు మాటలు వ్రాస్తున్న ఈ చిత్రంలో ముగ్గురు యువహీరోలు నటిస్తారు.

**డిటిపి ఆపరేటర్ కావలెను**

'అను' ఫాంట్స్, పేజ్‌మేకర్‌లతో పరిచయం కల్గిన డిటిపి ఆపరేటర్ కావలెను. వెంటనే సంప్రదించండి!

**జమీన్‌రైతు**

పొగతోట - నెల్లూరు - 524 001
ఫోన్: 327354

## దళితులు

మొదటి పేజీ కొరవ

వున్నాయి. తతిమా ఇద్దరు మంత్రు లతో పోలిస్తే దివయ్య కేసు చాలా బలహీనం. నేరుగా నేరాలు చేసిన వారి ధరి మంత్రి పదవులు భద్రంగా వున్నాయి. పరోక్షంగా ప్రమేయం వున్న దివయ్య పదవి మాత్రం పోయింది. ఈ తేడాకు కారణం ఏమిటి?

శివప్రసాద్, రామసుబ్బారెడ్డి లిరువురు గుంటూరు, కడప జిల్లాలలో బలవంతులు; ఇద్దరూ అగ్ర వర్ణాలకు చెందిన వారు; వారి మనసు కష్టపెడితే ఆ రెండు జిల్లాలలో తెలుగుదేశం పార్టీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది; కాని దివయ్య బలహీన వర్గాలకు చెందిన వాడు; ఆయన్ను పదవి నుంచి పీకి పారేసినా తన జిల్లాలో పార్టీకి నష్టం కల్గించలేడు.

ఒకే నేరానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తుల మధ్య రెండు రకాల విధానాలు అవలంబించడంలోని అంతర్యాన్ని బలహీన వర్గాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదే దివయ్య అగ్ర వర్ణాలకు చెంది వుంటే ఇట్లా మంత్రిత్వం నుంచి తప్పించే వారా అని అడుగుతున్నారు. అగ్ర వర్ణాలకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అని నిలదీస్తున్నారు.

రాజకీయాలలో నేర చరితులకు అవకాశం ఇవ్వకూడదన్న నిర్ణయం తీసుకుంటే కోడెల శివప్రసాద్, రామసుబ్బారెడ్డిలను కూడా పదవుల నుంచి తప్పించి వుండవల్సింది. కాని వారిని వదలి దేవయ్యను బలి చేయడం మాత్రం హరిజనుల పట్ల వివక్షత చూపడం తప్ప వేరు కాదు. చంద్రబాబు చెప్పే మాటలకు, చేసే పనులకు వ్యత్యాసం ఎట్లా వుంటుందో తెల్సుకోవడానికి ఇంత కంటే ఉదాహరణ వేరే అవసరం లేదు.



నెల్లూరు ఇందిరాభవన్‌లో జరిగిన మేనకూరు గోపాలకృష్ణారెడ్డి సంతాపసభలో మాట్లాడుతున్న ఎమ్మీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి కూర్చున్నవారిలో బెజవాడ ఓబులరెడ్డి, సిహెచ్‌శేషారెడ్డి, జక్కా వెంకయ్య వున్నారు

## లాభీ బలం

4వ పేజీ కొరవ

హాల్‌లో పోతన మహాకవి జయంతి సభ జరుగుతుంది. జడ్పర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆంధ్రోపన్యాసకులు డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి పోతన భాగవతం - వామనావతారం అనే అంశంపై మాట్లాడి సభాపోషకులు దొడ్ల శ్రీనివాసులురెడ్డి చేతుల మీదుగా సన్మానం పొందుతారు.

జూన్ 30తేది తిక్కన విజ్ఞాన కేంద్రం టౌన్‌హాల్‌లో ఏర్పాటు చేస్తున్న సాహిత్య సభలో నారాయణ మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ సిఎం.కృష్ణమూర్తి 'మహర్షి నన్నయ' అనే అంశంపై మాట్లాడి విజ్ఞాన కేంద్రం చేసే సన్మానాన్ని స్వీకరిస్తారు.

సాహిత్య అభిమానులను ఈ కార్యక్రమానికి తరలిరమ్మంటున్నారు నిర్వాహకులు.


# శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్

(AFFILIATED TO S.V. UNIVERSITY, TIRUPATHI)

4వ టౌన్ పోలీస్‌స్టేషన్ ప్రక్కన, V.R.C. దగ్గర, నెల్లూరు - 3. ఫోన్స్: 332035, 332036(O)

**మా కోర్సుల వివరాలు**

B.Sc.,: - MATHS, STATISTICS, COMPUTER SCIENCE
MATHS, PHYSICS, COMPUTER SCIENCE

B.Com: - COMPUTER APPLICATIONS.

**మా ప్రత్యేకతలు:**

★ అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన.
★ 24 గంటలు అధునాతన కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం
★ అడ్వాన్స్‌డ్ కంప్యూటర్ లాంగ్వేజస్ . (C++, Oracle, VB, Java etc.,) ఉచితంగా నేర్పించబడును.
★ I.CET (MBA/MCA), PG CET లకు అనుగుణంగా విద్యాబోధన.

మొదటి సంవత్సరము డిగ్రీ అడ్మిషన్స్ కొరకు సంప్రదించండి.

ప్రిన్సిపాల్



# శుభాకాంక్షలు



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారు
M.P.నరసారావుపేట,



శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారు
వెంకటగిరి శాసనసభ్యురాలు




శ్రీమతి సోనియా గాంధీ
కాంగ్రెస్ అధ్యక్షురాలు



శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారు
నెల్లూరు శాసనసభ్యులు



శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారు
రాపూరు శాసనసభ్యులు



Dr. సి.శ్రీధర్‌రెడ్డి స్కిన్‌స్పెషలిస్ట్
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ & నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి

మా ప్రియతమ మిత్రుడు, ఆప్తుడు, సన్నిహితుడు

## డా॥ సి.శ్రీధర్‌రెడ్డి గారు

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా మరియు నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జిగా నియమించిన **శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి** గారికి **శ్రీమతి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గారికి** మరియు ప్రోత్సహించిన **ఆనం వివేకానందరెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి గార్లకు**

కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, పెద్దలకు, అభిమానులకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ, వారు మరెన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తోడ్పడగలరని, ప్రజలకు సన్నిహితులు కావాలని కోరుకుంటూ...

డా॥ దేగా వెంకట్
ఫిజిషియన్ Kent (U.K.)

డా॥ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి
M.S., M.Ch., FRCS(Lon)
Kent (U.K.)

డా॥ వై. మనోజ్‌కుమార్‌రెడ్డి
ఫిజిషియన్ Kent (U.K.)

Santhi Ads Ph: 330873


Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.